హైదరాబాద్ వార్త



జియాగూడ హత్య కేసులో..
చంపింది స్నేహితులే

ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు

అక్షయ్, టిల్లు, సోనుగా గుర్తింపు

హత్యకు గురైన సాయినాథ్

హైదరాబాద్, జనవరి 23 ప్రభాతవార్త : జియాగూడలో నడిరోడ్డుపై ఆదివారం జరిగిన దారుణ హత్య కేసును పోలీసులు ఛేదించారు. ఆర్థిక కారణాలతో స్నేహితులే ఈ దారుణానికి పాల్పడినట్లు అనుమానిస్తున్నారు. ముగ్గురు నిందితులను అక్షయ్, టిల్లు, సోనుగా గుర్తించారు. సాయినాథ్(29)ను అనుసరిస్తూ పక్కా పథకం ప్రకారమే వారు హత్యకు పాల్పడ్డారని పోలీసులు భావిస్తున్నారు. జియాగూడలో కార్పెంటర్‌గా పనిచేస్తున్న జంగం సాయినాథ్ ఆదివారం సాయంత్రం పురానాపూల్ జాతీయ రహదారిలో బైక్‌పై వెళ్తుండగా ముగ్గురు వ్యక్తులు అడ్డగించారు. రోడ్డు మధ్యలో అందరూ చూస్తుండగానే ఇనుప రాడ్డు, కొడవలి, కత్తితో విచక్షణారహితంగా దాడి చేశారు. దారుణంగా చంపిన తర్వాత అక్కడి నుంచి పరారయ్యారు. ఇంత జరుగుతున్నా ఎవరూ అడ్డుకునేందుకు ప్రయత్నించలేదు. సాయం కోసం సాయినాథ్ అరుస్తుంటే.. చూస్తుండిపోయారు. కొందరు వీడియోలు తీశారు. ఆ వీడియోలు వైరల్ అయ్యాయి. ఈ ఘటన జరిగిన 24 గంటల్లోపే నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

అంబర్‌పేట బతుకమ్మకుంట ప్రాంతానికి చెందిన స్వామి, భాగ్యలక్ష్మీ దంపతులకు హేమలత, శ్రీలత, సాయినాథ్, మహేందర్ సంతానం. ఓ అపార్టుమెంట్‌లో ఏడాదిన్న రగా అద్దెకు ఉంటున్నారు. పెద్ద అక్క విడాకులు పొందింది. చిన్న అక్క భర్త ఇటీవల గుండెపోటుతో మరణించాడు. అక్కలు, ఇద్దరు మేనల్లుళ్లు, పక్షవాతం బారిన పడిన తండ్రి బాధ్యత సాయినాథ్ తీసుకున్నాడు. పెళ్లి చేసుకుంటే కుటుంబ పోషణ భారమవుతుందనే ఉద్దేశంతో వివాహం వాయిదా వేస్తూ వస్తున్నాడు. పదో తరగతి వరకూ చదివి, కోఠి ఇసామియా బజార్‌లో గ్లాస్ కటింగ్ నేర్చుకున్నాడు. రామంతాపూర్‌లో అక్వేరియం దుకాణం నిర్వహిస్తూ ఆర్డర్లపై గ్లాస్ కటింగ్ చేస్తుంటాడు. ఇటీవల పెళ్లి సంబంధాలు చూస్తున్నారు. కుటుంబానికి ఎవరితోనూ కక్షలు లేవని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరవుతున్నారు. ఇన్నేళ్లలో ఎవరితోనూ గొడవ పడలేదని సోదరుడు మహేందర్ తెలిపారు.

చిన్ననాటి స్నేహితులు హత్యచేశారు : తల్లి ఆరోపణ

అఫ్జల్‌గంజ్.. కుల్సుంపురా పోలీస్‌స్టేషన్ పరిధిలో జియాగూడ బైపాస్ రోడ్డులో దారుణ హత్యకు గురైన సాయినాథ్ మృతదేహానికి ఉస్మానియా మార్చురీలో ఫోరెనిక్స్ వైద్యులు పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని మృతుని సోదరుడు మహేందర్, స్నేహితులకు పోలీసులు అప్పగించారు. అనంతరం మృతదేహాని అంబులెన్స్‌లో అంబర్‌పేట నివాసానికి తీసుకువెళ్లారు. అంతకు ముందు మార్చురీ వద్ద మృతుడి తల్లి, బందువులు మీడియాతో మాట్లాడుతూ 8మంది కుటుంబ సభ్యులకు పెద్ద దిక్కుగా ఉన్న కొడుకును చిన్ననాటి స్నేహితుడు హత్య చేసి తమ కుటుంబాన్ని రోడ్డున పడేశారని ఆవేధన వ్యక్తం చేశారు. తమ కుమారున్ని రోడ్డుపై తరుముకుంటు నరుకుతుంటే ఏ ఒక్కరు కూడా ముందుకు వచ్చిన కాపాడే ప్రయత్నం చేయలేదని రోదిస్తున్నారు. కేవలం వీడియోలు తీస్తూ మనకెందుకులే అనుకుని వెళ్లిపోయారు. అందరు కలిసి ధైర్యంగా ఎదుర్కొంటే తమకు కడుపు కొత వచ్చేది కాదన్నారు. తమ కొడుకును హత్య చేసిన నిందితులకు బెయిల్ రాకుండా, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం తరపున ఆదుకోవాలన్నారు.

మొరాయించిన మెట్రో

సాంకేతిక లోపంతో నిలిచిన మెట్రో రైలు

హైదరాబాద్, జనవరి 23 ప్రభాతవార్త : మెట్రో రైలు సేవలకు తరచూ అటంకాలు ఏర్పడుతున్నాయి. సాంకేతిక సమస్యలతో రైళ్లు గమ్యస్థానాలకు చేరకముందే నిలిచిపోతున్నాయి. ఈ కారణంగా ఇతర రైళ్ల సర్వీసులూ ఆగిపోతున్నాయి. దీంతో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తోంది. ఎల్బీనగర్-మియాపూర్ కారిడార్‌లోని ఎర్రమంజిల్‌లో మెట్రో రైలు సాంకేతిక లోపంతో నిలిచిపోయింది. దీంతో అందులోని ప్రయాణికులను సిబ్బంది మరో రైలులో తరలించారు. మియాపూర్ నుంచి ఎల్బీనగర్ వెళ్లుండగా రైలులో టెక్నికల్ సమస్య తలెత్తినట్లు అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో ఆ మార్గంలో రైళ్లు ఆలస్యంగా నడిచాయి.

డబ్బులు సొసైటీకి.. విధులు పోలీసులకి

ప్రభాతవార్త, అబిడ్స్ ప్రతినిధి: ఒక వైపు విద్యుత్ కాంతుల వెలుగులు.. మరో వైపుకళ్లు చెదిరే ఇంటీరియర్ డెకరేషన్.. భారీ పరిశ్రమలు మొదలుకొని కుటీర పరిశ్రమల్లో తయారైన ఉత్పత్తులను తిలకించేందుకు శనివారం కావడంతో కుటుంబ సభ్యులతో కలిసి కార్లు, మోటార్లు, ఆర్‌టిసి బస్సులల్లో ఎగ్జిబిషన్‌ను తిలకించేందుకు వచ్చి ఎగ్జిబిషన్‌ను తిలకిస్తూ చుక్ చుక్ రైల్‌ల్లో... గాలిలో తేలి పోయే రంగుల రాట్నంపై విహరిస్తున్నారు. నాంపల్లి ప్రధాన రహదారి గగన్ విహార్ ఎదురుగా అటు వైపు ఇటు వైపు వరుసగా కార్లను పార్కింగ్ చేసి ఉంచారు. అంతలోనే అకస్మాత్తుగా ఓ కారు నుంచి మంటలంటుకుని పోగలు వచ్చి ప్రక్కనే ఉన్న కార్లకు మంటలంటుకుని ఉవ్వెత్తున్న లేచాయి. ఈ విషయం దావానాల వ్యాపించడంతో ఎగ్జిబిషన్ లోపాల ప్రదర్శనను తిలకిస్తున్న సందర్శకులకు, సొసైటి ప్రతినిధులకు, స్టాల్స్ యాజమానుల గుండెల్లో రైల్ పరుగెత్తాయి. మంటలు ఎక్కడ అంటుకున్నాయో అర్థం కాని పరిస్థితిని నెలకొంది. దీంతో భయాందోళనకు గురయ్యారు. కార్లు దగ్ధమై మంటలు లేస్తున్న విషయం తెలుసుకున్న పోలీసులు అగ్నిమాపక దళానికి సమాచారం అందించడంతో హుటాహుటినా సంఘటనాస్థలానికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. సకాలంలో మంటలను ఆర్పి వేయడంతో సొసైటి ప్రతినిధులు, వ్యాపారులు, పోలీసులు ఊపిరీ పీల్చుకున్నారు. కాగా 2019 సంవత్సరంలో జనవరి 31వ తేదిన ఎగ్జిబిషన్‌లో మంటలంటుకుని సుమారు 300స్టాల్స్‌లు మంట లంటుకుని సుమారు లక్షలాది రూపాయలు నష్టపోయారు.

డబ్బులు సొసైటికి, విధులు పోలీసులకు.. ఇది ఎక్కడి న్యాయం

ప్రతి యేటా నాంపల్లి ఎగ్జిబిషన్ సొసైటి ఆధ్వర్యంలో 46 రోజుల పాటు అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన ముగిసే వరకు వచ్చే సందర్శకులకు ఎగ్జిబిషన్ సొసైటి ప్రతినిధుల కన్న, పోలీసులకే అధికంగా భాద్యత ఉంటుంది. ప్రదర్శనను తిలకించే కోసం టిక్కెట్ తీసుకుని డబ్బులు సొసైటికి, విధులు మాత్రం పోలీసులకు ఇది ఎక్కడి న్యాయమని పలువురు ప్రశ్నిస్తున్నారు. దీనికి తోడు గత ఆరు సంవత్సరాలుగా ఎగ్జిబిషన్ తిలకించేందుకు కార్లలో, ద్విచక్రవాహనాల పార్కింగ్‌కు సొంతంగా పోలీసులు చూస్తున్నారు. ఎలాంటి పార్కింగ్ టెండర్లు పెట్టకుండా రద్దు చేశారు. కాని. రోడ్డుపై అడ్డదిడ్డంగా వాహనాలు పెడితే చలాన్లు విధించే ట్రాఫిక్ పోలీసులు, ఏకంగా నాంపల్లి గాంధీభవన్ నుంచి మొదలుకుని, కేర్ ఆసుపత్రి ఎదురుగా వాహనాలను నిలిపి వేస్తున్నారు. దీంతో విపరీతమైన ట్రాఫిక్ ఏర్పడుతుంది. గగహాన్ విహార్ ఎదురుగా శనివారం రాత్రి అకస్మాత్తుగా బ్యాటరీ కారు నుంచి మంటలంటుకుని మిగతా నాలుగు కార్లకు మంటలంటుకుని పూర్తిగా బుడిదగా మారాయి. సకాలంలో పోలీసులు, అగ్నిమాపక దళం స్పందిచడంతో పెద్ద ప్రమాదం తప్పింది. కార్లు కాలిపోయాయి. ఎవరు నష్టం భరించాలని కారు యాజమానులు ప్రశ్నిస్తున్నారు. ప్రదర్శనను తిలకించేందుకు వచ్చినందుకు లక్షలాది రూపాయల కార్లు అగ్గిహుత్తైనట్లు వాపోయారు. సొసైటి ప్రతినిధులు, నగర పోలీసు కమీషనర్‌కు ప్రతి యేటా ఎగ్జిబిషన్ ప్రదర్శన సమయంలో పోలీసు వెల్ఫేర్ పేరిట 5లక్షల చెక్కు ఇచ్చి చేతులు దులుపుకుంటారు. ప్రస్తుతం అబిడ్స్ ఎసిపి వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో బేగంబజార్, అబిడ్స్, నారాయణగూడ పోలీసు స్టేషన్ల ఇన్‌స్పెకర్లుతోపాటు నగరంలోని వివిధ పోలీసు స్టేషన్లకు చెందిన ఇన్‌స్పెక్టర్లు, ఎస్‌ఐలు, పోలీసు సిబ్బందితోపాటు గోషామహల్ ట్రాఫిక్ పోలీసులతోపాటు ఇతర ట్రాఫిక్ పోలీసులు బందోబస్తు నిర్వహిస్తున్నారు. 46 రోజులపాటు రెవెన్యూ, జిహెచ్ ఎంసి, పుడ్స్ విభాగం, విద్యుత్ విభాగం, వాటర్ వర్క్స్ అధికారులు ఎలాంటి తనిఖీలు చేయరు. ముఖ్యంగా అదృష్టం బాగుంది కాబట్టి, లేని పక్షంలో శనివారం జరిగిన భారీ ప్రమాదం సంభవించి ఉంటే పరిస్థితి ఏమిటి అన్ని ప్రజలు అంటున్నారు. 23 ఏకరాల స్థలంలో 2200 వందల స్టాల్స్ ఏర్పాటు చేశారు.

వరుస హత్యల కలకలం

నగర పోలీసులకు సవాల్ విసురుతున్న నేరగాళ్లు

నడిరోడ్డుపై బహిరంగంగా హత్యలకు పాల్పడుతున్న వైనం

నిందితులకు కఠిన శిక్షలు వేయించలేక పోతున్న పోలీసులు

చట్టాలు మరింత కఠినంగా వుండాలంటున్న నిపుణులు

ఏటా 180 నుంచి 200 వరకు హత్యలు.. జంట నగరాలతో పాటు శివార్లలో ఏటా 180 నుంచి 200 వరకు హత్యలు జరుగుతున్నాయని పోలీసుల గణాంకాలు చెబుతున్నాయి. ఇందులో 80 శాతం వరకు కేసులు కోర్టుల్లో నిలవడం లేదంటే పోలీసుల దర్యాప్తు ఎంత అపసవ్యంగా వుందో ఊహించుకోవచ్చు. ఒకప్పుడు ఒకచోట హత్య జరిగిందంటే పోలీసులు తీవ్రంగా వ్యవహరించే వారు. కానీ నేడు హత్యలు సాధారణ నేరాలను మించి పోయాయంటే అతిశయోక్తి కాదు. హత్యలకు పాల్పడుతున్న నిందితులు రెండు నుంచి మూడు నెలల వ్యవధిలోనే బెయిలుపై విడుదలవుతున్నారు. కొన్నిసార్లు నెలన్నరలోపే విడుదలవుతున్న ఉదంతాలు కూడా వున్నాయి. ఇక హత్యల వంటి తీవ్రమైన కేసుల్లో నిందితులపై మోపుతున్న అభియోగాలు కోర్టుల్లో చాలా సందర్భాలలో నిలబడడం లేదు. ఈ కారణంగా నిందితులు నిర్దోషులుగా విడుదలవుతుండడం పోలీసు శాఖకు పెద్ద వెలితిగా మారింది. సరిగ్గా ఈ అంశాలే హత్యలకు బరితెగిస్తున్న వ్యక్తులకు ఊతంగా మారుతుందనే విమర్శలు వున్నాయి.

హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త: జంట నగరాలు, శివార్లలో వరుస బహిరంగ హత్యలు పోలీసులకు సవాల్‌గా మారుతున్నాయి. చట్టం అంటే భయం లేదు.. పోలీసులంటే లెక్కలేదు.. చిన్నపాటి తగాదాలు, భూ వివాదాలు, కుటుంబ కలహాలతో ప్రత్యర్థులను, అయిన వారిని దారుణంగా అంతమొందించే విష సంస్కృతి భాగ్య నగరంలో బలంగా వేళ్లూనుకుంటుండడం అన్ని వర్గాలను కలచి వేయసాగింది. ఇదే సమయంలో తమ వారిని చంపిన వ్యక్తులను ఇంకొందరు అ ంతకు మించి దారుణంగా చంపుతున్న ఘటనలు సైతం హైదరాబాద్‌లో పెరిగిపోతున్నాయి. హత్యల తరువాత తాఫీగా పోలీసులకు లొంగిపోతున్న నిందితులు ఆ తరువాత కోర్టుల నుంచి బెయిలు పొందుతూ దర్జాగా మళ్లీ నేర ప్రవృత్తిలో కొనసాగుతున్న వైనం మరింత షాక్‌కు గురిచేసే అంశంగా చెప్పాలి. అందరు కలిసి మెలిసివుండే భాగ్య నగరం పాశవిక హత్యల కారణంగా 'అ' భాగ్యనగరంగా అపఖ్యాతిని మూటకట్టుకునే దుస్థితికి చేరింది. ముఖ్యంగా పాతబస్తీలో ఇలాంటి ఘటనలు అధికంగా చోటు చేసుకుంటున్నాయి. కేసుల్లో నిందితులు పట్టుబడినా ఇటువంటి భయానక హత్యలు ఆయా ప్రాంతాలలో భయం కలిగిస్తోంది. హత్యలతో పాటు హత్యాయత్నం వంటి తీవ్రమైన కేసుల్లో నిందితులకు సులభంగా బెయిలు లభిస్తుండడం ఒక ఎత్తయితే చాలా కేసుల్లో నిందితులకు కఠిన శిక్షలు వేయించడంలో పోలీసులు విఫలమవుతుండడం కూడా ఈ తరహా నేరాల పెరుగుదలకు దోహదం చేస్తుందని నిపుణులు అంటున్నారు.

నడిరోడ్డుపై హత్య, ముగ్గురు అరెస్ట్

నగరంలోని పురానాపూల్ సమీపంలో బైపోరోడ్డుపై అందరూ చేస్తుండగానే హత్య జరిగింది. సాయినాథ్ అనే వ్యక్తిని దారుణంగా కత్తులు, ఇనుపరాడ్లతో దాడి చేసి చంపారు. అంబర్‌పేట్ బతుకమ్మ కుంటకు చెందిన సాయినాథ్ కార్పెంటర్. ఆదివారం సాయంత్రం ఒంటరిగా ద్విచక్రవాహనంపై పురానాపూల్ వైపునుంచి జియాగూడ మేకల మండీ మార్గంలో వెళ్తున్నారు. పీలిమండవ్ శివాలయం సమీపంలో ముగ్గురు అగంతకులు వచ్చి ఇనుపరాడ్‌లతో ఒకరు సాయినాథ్ తల వెనకాల బలంగా కొట్టడంతో కిందపడిపోయారు. కొడవలి, కత్తి, ఇనుపరాడ్‌తో అతనిపై దాడి చేశారు. బాధితుడు సాయం కోసం కేకలు వేశారు. అయినా వదలకుండా వెంటాడి వేటాడి ముఖం, కాళ్లు చేతులు, పొట్టభాగంలో నరికి చంపేశారు. కాగా హత్యకు పాల్పడిన నిందితులను సోమవారం పోలీసులు అరెస్ట్ చేశారు.

ఒకే రోజు రెండు హత్యలు.. వారం రోజుల క్రితం హైదరాబాద్ నగరంలో ఒకే రోజు రెండు హత్యలు జరిగాయి. లంగర్‌హౌజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓయువకుడిని దుండగులు హతమార్చారు. జిఎంకే ఫంక్షన్ హాల్‌లో ని మోతీ దర్వాజా వద్ద హత్య జరిగింది. మృతుడు ఉప్పల్‌లో నివాసం ఉంటున్న 19ఏళ్ల కలీమ్‌గా గుర్తించారు. అలాగే రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్‌లో మరో హత్య చోటుచేసుకుంది.

కంటి వెలుగు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

హోంమంత్రి మహమూద్ అలీ

కంటి అద్దాలను అందజేస్తున్న హోంమంత్రి మహమూద్ అలీ

మెహిదీపట్నం, జనవరి 23, ప్రభాతవార్త : పేద ప్రజలు కంటి వెలుగు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని హోంమంత్రి మహమూద్ అలీ అన్నారు. సోమవారం కార్వాన్ నియోజకవర్గ పరిధిలోని పన్నిపుర ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు పరీక్ష కేంద్రాన్ని స్థానిక ఎమెల్యే కౌసర్ మోహియుద్దీన్‌తో కలిసి సందర్శించారు. అక్కడ ఏర్పాట్లను పరిశీలించి సదుపాయలను అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా హోంమంత్రి మహమూద్ అలీ మాట్లాడుతూ... అంధత్వ నివారణ లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కంటి వెలుగు పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం పరీక్షలు నిర్వహించిన రోగులకు కంటి అద్దాలను అందజేయడం జరిగింది. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఠాకూర్ జీవన్ సింగ్ పన్నిపుర ఆసుపత్రి డాక్టర్లు మల్లేశ్వరి, సాయి ప్రసన్న, స్థానిక నేతలు పాల్గొన్నారు.

డెక్కన్ మాల్ భవనం కూల్చివేతకు సన్నాహాలు చేస్తున్న అధికారులు

కంటోన్మెంట్, జనవరి 23 ప్రభాతవార్త: సనత్ నగర్ నియోజకవర్గం సికింద్రాబాద్ రాంగోపాల్‌పేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మినిస్టర్ రోడ్డు నల్లగుట్ట వద్ద డెక్కన్‌మాల్ కార్పోరేట్ భవనంలో అగ్నిప్రమాదంలో దెబ్బతిన భవనం కూల్చివేతకు రంగం సిద్ధమైంది. అగ్నిప్రమాదంలో స్లాబ్ పెచ్చులు ఊడుతుండడంతో భవనం ఏక్షనమైనా కూలిపోయే ప్రమాదం ఉంది. దీంతో ఆ భవనాన్ని కూల్చివేసేందుకు జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు సన్నాహాలు చేస్తున్నారు. బిల్డింగ్‌ను కూల్చివేయుటకు రోబోటెక్ టెక్నాలోజీ ఉపయోగించాలని నిర్ణయించారు. ముంబాయి నుంచి ప్రత్యేక కాంబోకట్టర్ తెప్పించి భవనాన్ని కూల్చనున్నారు. అమిషన్ సహాయంతో బిల్డింగ్‌పై అంతస్థు నుంచి స్లాబ్, గోడలను ముక్కలుగా చేసిసి కిందకు దింపేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇదిలా ఉండగా అగ్నిప్రమాదంలో చిక్కుకుపోయిన ముగ్గురు యువకుల్లో ఒక మృతదేహాన్ని గుర్తించగా ఇద్దరి మృతదేహాలు లభ్యం కాలేదు. వారి మృతదేహాల ఆనవల్ల కోసం ఫైర్ సిబ్బంది బిల్డింగ్‌లోని ప్రతి అంతస్థును క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.

అంబర్‌పేట్‌లో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పాదయాత్ర

పాదయాత్రలో స్థానిక అధికారులు లేకపోవడంతో ఆగ్రహం.. ఉన్నతాధికారులకు ఫోన్ చేసి మందలించిన కేంద్రమంత్రి

అంబర్‌పేటలో పాదయాత్ర నిర్వహిస్తున్న కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, చిత్రంలో బిజెపి సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతంరావు

హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త: తన సొంత నియోజకవర్గం అంబర్‌పేట్‌లో సోమవారం కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పాదయాత్ర చేపట్టారు. పటేల్‌నగర్, ప్రేమ్‌నగర్ ప్రాంతాల్లో కిషన్‌రెడ్డి పర్యటించారు. పాదయాత్రలో స్థానిక అధికారులు అందుబాటులో లేకపోవడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానికులు తమ సమస్యలను కిషన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. అయితే ఇదే విషయంపై మాట్లాడుదామంటే సంబంధిత అధికారులెవరూ అందుబాటులో లేకపోవడంతో కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము సమస్యల పరిష్కారం కోసం ప్రజల్లో తిరుగుతుంటే మీ అధికారులు ఎక్కడ ఉన్నారంటూ ఉన్నతాధికారులను ఫోన్‌లో కిషన్‌రెడ్డి మందలించారు. వెంటనే కరెంటన సమస్యను పరిష్కరించాలంటూ అధికారులను ఆదేశించారు. బస్తీల్లో వాటర్ పైప్‌లైన్ కోసం రోడ్డుమధ్యలో తీసిన కాలువలను వెంటనే లెవలింగ్ చేయాలని కోరారు. పైప్‌లైన్ కోసం తీసిన కాలువలు గుంతలుగా మారడంతో రోడ్డుపై నడవలేకపోతున్నామని స్థానికులు కిషన్‌రెడ్డికి వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ఎన్.గౌతంరావు, బిజెపి కార్పొరేటర్లు ఎన్.అమృత, బి.పద్మ, ఆపార్టీ సీనియర్ నాయకులు బి.వెంకటరెడ్డి, కన్నె రమేష్‌యాదవ్, కృష్ణగౌడ్, శ్యాంబాబు, అజయ్‌కుమార్, దాసోజు నాగభూషణంచారి, యశ్వంత్, ఆనంద్ గౌడ్, బిక్షపతి, యాదగిరి, కృష్ణముదిరాజ్, బ్రహ్మాచారి, మైలారం రాజు, నవీన్‌రెడ్డి, వెంకటేష్‌గౌడ్, శ్రీకాంత్, భాస్కర్‌గౌడ్, ఈశ్వర్, జ్యోతి, రత్నప్రభ, సరోజ, తిరుపతి, దేవయ్య, ఆనంద్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

కంటిచూపు సమస్యలతో బాధపడొద్దనే కంటి వెలుగు

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

కంటివెలుగు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి తలసాని, ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తదితరులు

హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త: ప్రజలు కంటిచూపు సంబంధిత సమస్యలతో బాధపడకూడదనే ఆలోచనతోనే ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిందని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి ,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఈమేరకు సోమవారం అంబర్‌పేట్ నియోజకవర్గ పరిధిలోని బాగ్ అంబర్‌పేట్ డివిజన్ రామకృష్ణనగర్‌లో ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ముషీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని బోలక్‌పూర్ డివిజన్ తాళ్లబస్తీ కమిటీ హాల్‌లో ఎమ్మెల్యే ముఠాగోపాల్‌తో కలిసి కంటి వెలుగు శిభిరాలను సందర్శించారు. ఈశిభిరాలల్లో ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, మందులు, కళ్లద్దాల పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. అవసరమైన వారికి కంటి ఆపరేషన్లను కూడా ఉచితంగా చేస్తారని తెలిపారు. పేద ప్రజలు కంటి పరీక్షలు, ఆపరేషన్‌ల కోసం ఆర్థిక ఇబ్బందులు పడకూడదనే ఆలోచతోనే ఈకార్యక్రమం చేపట్టినట్లు తెలిపారురు. దేశంలో ఎవరూ చేయని విధంగా సిఎం కెసిఆర్ పేద ,మధ్య తరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకుని ఇంత గొప్ప కార్యక్రమం చేపట్టారని తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమం కోసం నరపభుత్వం 250 కోట్ల రూపపా యలను ఖర్చు చేస్తుందని తెలిపారు. రాష్ట్రంలోనే తయారు చేసిన 55లక్షల కళ్లద్దాలను పంపిణీ చేయనున్నట్లు వివరించారు. అన్ని కాలనీలు, బస్తీలల్లో ప్రజలు ఈకార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రైవేట్‌లో కంటి పరీక్ష కోసం కనీసం 5వేలు, ఆపరేషన్ కోసం 50వేల రూపాయలకు పైగా ఖర్చు చేయాల్సి వస్తుందని, ఇంతకంటే ఎక్కువ కూడా ఖర్చు కావచ్చునన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటి తదితరులు పాల్గొన్నారు.

క్రీడా రంగాన్ని ప్రోత్సహిస్తున్న ప్రభుత్వం

ఉప్పల శ్రీనివాస్‌గుప్తను సత్కరిస్తున్న నిర్వాహకులు

ఎల్.బి.నగర్, జనవరి 23 ప్రభాతవార్త:క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యత నిస్తో తెలంగాణ రాష్ట్ర ప్రబుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ అభివృద్ధి చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్త పేర్కొన్నారు. నాగోల్ డివిజన్ బండ్లగూడలోని, వి స్పోర్ట్స్ అకాడమీలో ఫ్రెండ్స్ క్లబ్ ఆర్గనైజింగ్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ఫ్రెండ్స్ కప్-2023 ఇంటర్ క్లబ్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ విజేతలకు బహుమతుల ప్రదానోత్సవం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ ఉప్పల మాట్లాడుతూ శారీరక శ్రమతో కూడిన క్రీడలు ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. మంచి ఆశయంతో ఏర్పడిన ఫ్రెండ్స్ క్లబ్ 15 ఏళ్ళుగా అంకితభావంతో క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయమని అన్నారు. ఆరోగ్యవంతంగా జీవించాలంటే మంచి అలవాట్లు, సమయపాలన, తీసుకునే ఆహారంపై శ్రద్ధ వహించాలని సూచించారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో దూసుకుపోతున్నదని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ నేతృత్వంలో జిల్లాకు ఒక నియోజకవర్గ పరిధిలో ఒక స్టేడియం నిర్మాణం చేస్తున్నారని అన్నారు. అతిథిగా హాజరైన టిఎస్‌పిఎస్‌సి చైర్మన్ డి.జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని, ఆనందం, ఆరోగ్యంతో పాటు ప్రతిరోజు ఒక వ్యాయాయంలాగా అందరికి స్ఫూర్తి గా ఉంటుంది అన్నారు. ఇలాంటి ఆరోగ్యవంతమైన సమాజ లక్ష్యంగా క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడాకారులుగా మీరు సాధించిన ప్రతి విజయం ఇతరులకు ఆదర్శంగా నిలవాలన్నారు. క్రీడాకారులను ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ టాస్క్ ఫోర్స్ ఏసీపీ జితేందర్‌రెడ్డి, ఏసీపీలు వెంకట్‌రావు, నరేష్‌రెడ్డి, ఆడిసినల్ ఎస్పీ శోభన్‌బాబు, నరేందర్, రాజారెడ్డి, రఘుపతిరెడ్డి, రవీందర్‌రెడ్డి, ఖమ్మం, కరీంనగర్, హైదరాబాద్, వరంగల్ జిల్లాల క్రీడాకారులు పాల్గొన్నారు.

కడుపునొప్పి భరించలేక 6వ అంతస్థు నుంచి దూకి యువకుడి ఆత్మహత్య

ఆత్మహత్యకు పాల్పడిన శ్రావణ్‌కుమార్‌రెడ్డి

కెపిహెచ్‌బికాలనీ, జనవరి 23, ప్రభాతవార్త : ఆరు నెలలుగా తీవ్ర కడుపు నొప్పితో బాధపడుతున్న ఓ యువకుడు తను నివాసం ఉంటున్న హాస్టల్ ఆరవ అంతస్థు నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కెపిహెచ్‌బి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సిఐ కిషన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం అడ్డగుట్ట సొసైటీలోని నెస్ట్ ఇన్ హాస్టల్‌లో ఉంటున్న వంగూరు శ్రావణ్ కుమార్ రెడ్డి (22) గత ఆరు నెలలుగా తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతు ఉన్నాడు. కడుపు నిప్పి తీవ్రంగా ఉండటంతో శ్రావణ్‌కుమార్‌రెడ్డి తన మిత్రుడు ఉంటున్న శ్రీనిధి హాస్టల్‌కు వెళ్ళి అతడితో కలిసి ఉన్నాడు. కడుపు తీవ్రంగా ఉండటంతో శ్రీనిధి హాస్టల్ ఆరవ అంతస్థు నుంచి దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అక్కడే ఉన్న వారు శ్రావణ్‌కుమార్‌రెడ్డిని స్థానికంగా ఉన్న ప్రతిమ ఆసుపత్రికి తీసుకువెళ్ళగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. సంఘటన సమాచారం అందుకున్న కెపిహెచ్‌బి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి కుటుంబ సభ్యులకు సమాచార

గణతంత్ర వేడుకలకు ఏర్పాట్లు

ఖైరతాబాద్, జనవరి 23 ప్రభాతవార్త: ఖైరతాబాద్‌లోని వాడవాడల కాలనీలు, బస్తీలలో గణతంత్ర వేడుకలకు రాజకీయ పార్టీల వారు సన్నద్ధమై సన్నాహాలు మొదలుపెట్టారు. అధికార బి.ఆర్.ఎస్, బిజెపి, కాంగ్రెస్ తదితరులు పలు ప్రధాన చౌరస్తాలు, బస్తీలు, కాలనీలలో ఆయా పార్టీలు రెండు రోజుల ముందు నుండే సిద్ధం చేసుకున్నాయి. గణతంత్ర వేడుకలకు స్థానిక ప్రజాప్రతినిధులు, పలు శాఖలకు చెందిన అధికారులు ఇలా మువ్వన్నెల జెండాలను ఆవిష్కరించేందుకు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలోనే స్థానికంగా చిన్నారులు, విద్యార్థులు, యువతీయువకులు ఇలా అధికసంఖ్యలో పాల్గొనే విధంగా కొందరు కొన్ని రాజకీయ పార్టీలకు చెందిన వారు సన్నద్ధమవుతున్నారు. ఈ విధంగా ప్రతియొక్క ప్రాంతంలో ప్రజా ప్రతినిధులైన మాజీ మంత్రి, ఎమ్మెల్యే దానం నాగేందర్, మాజీ ఎమ్మెల్యే చింతల రాంచంద్రారెడ్డి, టిపిసిసి ప్రధాన కార్యదర్శి, కార్పొరేటర్ పి.విజయారెడ్డి ప్రభృతులు గణతంత్ర వేడుకలకు హాజరై జాతీయ జెండాలను ఆవిష్కరించనున్నారని వారి వారి అనుచరవర్గం, కొందరు అభిమానులు పేర్కొంటున్నారు.

డ్రైవర్లకు అండగా ఉంటా

ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు

కార్డులు అందిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి

అల్వాల్ జనవరి 23 ప్రభాతవార్త: వాహన డ్రైవర్‌లకు అందరికి తాను అండగా ఉంటానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు తెలిపారు. అల్వాల్ డ్రైవర్స్ అసోసియేషన్ సంఘంలోని డ్రైవర్లకు ఇన్సూరెన్స్ కార్డులను ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అందించారు. తన సొంత నిధులతో ఎమ్మెల్యే డ్రైవర్లకు 5లక్షలు విలువైన జీవిత భీమాను చెల్లించడం జరిగింది. వెంకటాపురం డివిజన్ పరిధిలోని భూదేవినగర్ వద్ద స్థానిక కార్పొరేటర్ సబిత అనీల్ కిషోర్‌తో కలిసి కార్డులు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డ్రైవర్లు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు.

తోళ్ల ఖార్కానాలో పర్యటించిన కార్పొరేటర్

అల్వాల్ జనవరి 23 ప్రభాతవార్త: తోళ్ళ ఖార్కానా బస్తీ సమస్యలు అన్నింటిని త్వరలోనే పరిష్కరించనున్నామని మచ్చ బొల్లారం కార్పొరేటర్ జితేందర్‌నాథ్ తెలిపారు. సోమవారం బస్తీతో పాటుగా డిఎడి కాలనీలో అధికార యంత్రాంగంతో పాటుగా పర్యటించడం జరిగింది. రోడ్లు పనులు సొందరలోనే ప్రారంభిస్తామని ఇతర సమస్యలను ప్రణాళికాబద్ధంగా పరిష్కారిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఇ మహేష్ బిఆర్ఎస్ నేతలు సురేందర్‌రెడ్డి శ్రావణ్ పాల్గొన్నారు.

కన్యకాపరమేశ్వరీ ఆలయంలో ప్రత్యేక పూజలు

అడ్డగుట్ట, జనవరి 23 ప్రభాతవార్త: శ్రీ కన్యకా పరమేశ్వరీ అగ్నిగుండం ప్రవేశించి అర్య మహా దేవిగా కటాక్షించిన రోజును పురస్కరించుకొని సోమవారం తుకారాంగేట్‌లోని నల్ల పోచమ్మ ఆలయంలో వాసవి మాతా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు కందుకూరి నాగేశ్ రావ్, శోభారాణిల ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు కాసుల లక్ష్మణ్ గుప్త, పెంటయ్య, దారం ఉషా, అఖిల, మణి తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు

బ్రహ్మోత్సవాల సందర్భంగా మందిరంలో పూజలు

చిక్కడపల్లి, జనవరి 23 ప్రభాతవార్త: ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లోని శ్రీశృంగేరి జగద్గురు మహాసంస్థానం, శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య అంగరంగవైభవోపేతంగా ప్రారంభమయ్యాయి. ఆలయం ధర్మాధికారి కళావిఎస్.జనార్దనమూర్తి, సీఈవో డాక్టర్ విఆర్ గౌరీశంకర్ పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో ముందుగా విష్వక్సేనపూజ, పుణ్యాహవాచనం అనంతరం దేవతామూర్తులను కల్యాణోత్సవ కార్యక్రమానికి సంబందిదించి పెండ్లికుమారుణ్ణి, పెండ్లి కుమార్తెలను చేశారు. అనంతరం నివేదిన, నీరాజనం, మంత్రపుష్పం అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ జరిగింది. తదుపరి ఆలయంలో విష్ణుసహస్ర నామపారాయణాలు, విశ్వక్సేన పూజ, దీక్షాధారణ, అఖండ దీపారాధన, అంకురార్పణ, అగ్ని ప్రతిష్టాపన, బ్రహ్మోత్సవాల ప్రారంభసూచకంగా ధ్వజారోహణం నేత్రపర్వంగా సాగింది.

క్రీడా ప్రాంగణాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

శాట్స్ చైర్మన్ డా.ఆంజనేయ గౌడ్

నిర్మాణ పనులక శంకుస్థాపన చేస్తున్న చైర్మన్ ఆంజనేయగౌడ్, జగదీశ్వర్‌యాదవ్ తదితరులు

హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త: క్రీడాకారుల సౌలభ్యం కోసం కెసిఆర్ సర్కార్ రాష్ట్రంలోని అన్ని క్రీడామైదానాల్లో మెరుగైన మౌళిక వసతులు కల్పిస్తుందని శాట్స్ చైర్మన్ డాక్టర్ ఆంజనేయగౌడ్ అన్నారు. ఈమేరకు సోమవారం ఎల్బీస్టేడియంలో కబడ్డీ క్రీడాకారుల సదుపాయం కొరకు 50లక్షల వ్యయంతో కూడిన నిర్మాణ పనులను అసోసియేషన్ నిర్వాహకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని క్రీడల హబ్‌గా తీర్చిదిద్దేందుకు సిఎం కెసిఆర్ నాయత్వంలోని తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ప్రతిభ, పట్టుదల, క్రమశిక్షణ గల క్రీడాకారులకు రాష్ట్రంలో కొదవ లేదని, మెరుగైన శిక్షణ ఇప్పిస్తే అద్భుతాలు సృష్టించవచ్చునని చెప్పారు. ఈకార్యక్రమంలో తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి జగదీశ్వర్‌యాదవ్, మాజీ కార్పొరేటర్ టి.నిరంజన్, యాదగిరి గౌడ్, నర్సింగరావు, శ్రావణ్‌కుమార్, మామిడి గోపి, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

హెబ్రోన్ చర్చ్ ట్రస్ట్ సభ్యులతో తనకు ప్రాణహాని ఉంది : కృపావరం

చిక్కడపల్లి, జనవరి 23ప్రభాతవార్త: హెబ్రోన్ చర్చ్ ట్రస్ట్ సభ్యులతో తనకు ప్రాణహాని ఉందని ఆ చర్చ్ సొసైటీ యవనస్థుల విభాగం అధ్యక్షుడు జి.కృపావరం ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం సాయంత్రం చర్చ్ ఆవరణలో విలేకరులతో మాట్లాడారు. చర్చ్ వ్యవస్థాపకులు భక్తసింగ్ సొసైటీని ఏర్పాటు చేశారనని, అయితే ప్రతి ఆదివారం చర్చ్‌తో పాటు ఎదురుగా ఉన్న సోదర సంస్థ హెర్మోన్ చర్చ్‌లో ప్రశాంతంగా ప్రార్థనలు జరుగుతున్నాయని, సొసైటీ ఆధ్వర్యంలో చర్చ్‌లో కార్యకలాపాలు ప్రశాంతంగా జరగడం చూసి ఓర్వలేక ట్రస్ట్‌ను అక్రమంగా స్థాపించినవవారు ప్రతి ఆదివారం భక్తుల ముందు చర్చ్‌లో గొడవలకు దిగుతున్నారని, దీంతో భక్తులు ఆందోళన చెందుతున్నారన్నారు. కాగా ట్రస్ట్ సభ్యులు ఎఫ్‌సిఎస్.పీటర్ పీటర్ రూబెన్ తదితరులపై తాను ఇటీవల సామాజిక మాధ్యమాలలో వీడియోలలో వివరించడం జరిగిందని, దీంతో తనపై ఆగ్రహంతో ఉన్నారని, తనకు ఏమైనా జరిగితే పీటర్, పీటర్ రూబెన్‌లతో పాటు జాన్‌సుబ్బారెడ్డి, శాంసన్‌లే కారణమని తెలిపారు. తనకు ప్రాణహాని ఉందని తెలుపుతూ చిక్కడపల్లి పోలీసుస్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేస్తున్నట్లు వివరించారు.

సీమల గజేందర్‌కు ఘన సన్మానం

మెహిదీపట్నం, జనవరి 23, ప్రభాతవార్త : జియాగూడ రజక సమాజం ఆధ్వర్యంలో సోమవారం ఎంసీహెచ్ ప్లే గ్రౌండ్‌లో కుస్తీ పోటీలను నిర్వహించారు. ఈ కుస్తీ పోటీలో కార్వాన్‌కు చెందిన సీమల గజేందర్ పాల్గొని సీనియర్ రజక కేసరి టైటిల్‌ను దక్కించుకున్నాడు. ఈ సందర్భంగా గంగపుత్ర సమాజం ప్రతినిధి మెట్టు సదా పహిల్వాన్ ఆధ్వర్యంలో సీమల గజేందర్‌ను ఘనంగా సన్మాంచి మాట్లాడారు. సన్మానించిన వారిలో గంపుత్ర సమాజం సభ్యులు వెంకటేష్, ప్రవీణ్, గోపాల్, బాలేష్, సూరిబాబు, ప్రవీణ్ కుమార్, అమర్‌నాథ్, శ్రీసాయిరామ్, రమేష్, శ్రీశైలంలు ఉన్నారు.

నేతాజీకి నివాళులర్పిస్తున్న గజ్జెల నాగేశ్,మర్రి రాజశేఖర్ రెడ్డి,టీ.ఎన్.తదితరులు, సుభాష్ చంద్రబోస్‌కు నివాళులర్పిస్తున్న ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులు, చంద్రబోస్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న టీడీపీ నేతలు

సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు ఆర్పిస్తున్న ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త తదితరులు, సుభాష్ చంద్రభోస్‌కు నివాళ్లు అర్పిస్తున్న గోషామహాల్ నియోజవర్గం టిఆర్ఎస్ నాయకులు ఆర్య వినోద్‌కుమార్, సుదర్శన్, సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకల్లో పాల్గొన్న బిజేపీ శ్రేణులు

స్వాతంత్ర ఉద్యమంలో కీలకపాత్రధారుడు సుభాష్‌చంద్రబోస్

ప్రాణం కన్నా దేశం మిన్న అని పోరాడిన యోధుడు సుభాష్ చంద్రబోస్: పి సాయిబాబా

ధర్నాచౌక్.. ప్రాణం కన్నా దేశ స్వతంత్రమే ముఖ్యమని పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుడు సుభాష్‌చంద్రబోస్ అని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా కొనియాడారు. సోమవారం సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సాయిబాబా మాట్లాడు తూ బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన భారత స్వతంత్ర్య పోరాట ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన సుభాష్ చంద్రబోస్ స్వాతంత్ర్యం అంటే ఒకరు ఇస్తే పుచ్చుకునేది కాదని, పోరాడి సాధించుకోవాలనే సంకల్పంతో ఆజాద్ హింద్ ఫౌజ్ అనే సైన్యాన్ని స్థాపించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెల్ల కిషోర్, ప్రధాన కార్యదర్శి పి.బాలరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

భారతీయుల గుండెల్లో దేశభక్తిని నింపిన వీరుడు సుభాష్ చంద్రబోస్ : ముషీరాబాద్ బిజెపి నాయకులు ప్రఫుల్ రామిరెడ్డి

ధర్నాచౌక్.. భారతీయుల గుండెల్లో దేశభక్తిని నింపిని వీరుడు సుభాష్ చంద్రబోస్ అని ముషీరాబాద్ భాజపా నేత ప్రఫుల్ రామిరెడ్డి కొనియాడారు. సోమవారం సుభాష్‌చంద్రబోస్ జయంతి సందర్భంగా ముషీరాబాద్, భోలక్‌పూర్ డివిజన్‌లలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రఫుల్‌రామిరెడ్డి మాట్లాడుతూ నేతాజీ జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని అన్నారు. దేశం కోసం ప్రాణాలను సైతం అర్పించటానికి వెనుకాడని ధీరుడు నేతాజీ అని, ఆయన పేరు భారతదేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక బీజేపీ నాయకులు నందగిరి నరసింహ, మహేష్, సత్యనారాయణ, వీరేష్, లక్ష్మణ్, రాజు, రఘు, మోహనన, హరికృష్ణ, గండయ్య పాల్గొన్నారు.

నేతాజీ ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలి : గజ్జెల, మర్రి కంటోన్మెంట్.. స్వాతంత్ర్యం కోసం సుభాష్ చంద్రబోస్ చేసిన పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని యువత ఆయన అడుగు జాడల్లో నడవాలని బేవరేజెస్ కార్పోరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్, మల్కాజిగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ ఇన్‌ఛార్జి మర్రిరాజశేఖర్ రెడ్డిలు తెలిపారు. సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని సోమవారం బోయిన్‌పల్లిలోని నేతాజీ నగర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీ.ఎన్.శ్రీనివాస్, బిఆర్ఎస్ నేతలు ముప్పిడి మధుకర్,పూర్ణ చందర్ రెడ్డి, మీనా భాస్కర్, రాజు సింగ్, టీంకూగౌడ్, సోమయ్య, ప్రవీణ్ యాదవ్ పాల్గొన్నారు.

నేతాజీకి నివాళులర్పించిన కార్పొరేటర్ కొంతం దీపిక

నేతాజీ ఆశయాలయను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక తెలిపారు. సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని సోమవారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న నేతాజీ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ శీలం ప్రభా కర్, కాంగ్రెస్ నేతలు అల్లాడి గౌరి శంకర్, నంది కంటి రవి, ఎన్.విఠల్, డి.బాబురావ్ పాల్గొన్నారు.

నేతాజీకి నివాళులర్పించిన పాలిటెక్నిక్ విద్యార్థులు

అడ్డగుట్ట.. సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని సోమవారం సికింద్రాబాద్‌లోని నేతాజీ విగ్రహానికి మారేడ్‌పల్లి ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులు పాల్గొని నేతాజీకి నివాళులర్పించారు. మల్కాజిగిరి పార్లమెంట్ టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.గౌరి శంకర్ ఆధ్ వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రభుత్వ పాలిటెక్నిక్ ఎన్‌సీసి ఆఫీసర్ డాక్టర్ ప్రసాద్, డిటిడిపి నాయకులు టీ.ఎన్.నరహరి, అంజనీ కుమార్, అశోక్ యాదవ్, అనీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తుకారాంగేట్‌లో ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు

నేతాజీ జయంతిని పురస్కరించుకొని సోమవారం తుకారాంగేట్ చౌరస్తాలోని నేతాజీ విగ్రహానికి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు శాస్త్రి నేతాజీ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు క్రిష్ణ యాదవ్, నాగేశ్, ప్రకాశ్, అశ్విన్, రాములు, రాము, గౌరి శంకర్, అల్లాం సునీత్ పాల్గొన్నారు.

ఘనంగా నేతాజీ సుభాష్‌చంద్ర బోస్ జయంతి

సికింద్రాబాద్.. నేతాజీ సుభాష్ చంబ్రోస్ జయంతిని పురస్కరించుకొని వారాసిగూడ చౌరస్తాలో గల నేతాజీ విగ్రహానికి టీడీపీ సికింద్రాబాద్ ఇన్‌చార్జి వల్లూరపు శ్రీనివాస్ కుమార్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బౌద్ధనగర్ డివిజన్ అధ్యక్షుడు గరిగె ప్రవీన్‌కుమార్, వెంకటస్వామి, చంద్రమోహన్, లక్ష్మణ్ నరేందర్ ఇతర నేతలు పాల్గొన్నారు.

గన్‌ఫౌండ్రి.. నేతాజీ సుబాష్ చంద్ర బోస్ జయంతిని పురస్కరించుకుని సోమవారం సంజయ్‌గాంధీ పార్క్‌లో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలంగాణ భజరంగ్‌సేనా ఉపాధ్యక్షులు ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త నేతాజీ సుబాస్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు ఆర్పించారు. ఈకార్యక్రమంలో భిక్షపతి,రాజు,రమేష్, హన్‌మంత్ రావు,విజయ్,మంగల్‌పాండే,కిషోర్,పవన్ పాల్గొన్నారు.

బిజేపీ ఆధ్వర్యంలో లాలాపేట్‌లో సుభాష్ చంద్రబోస్ జయంతి

తార్నాక.. బిజేపీ తార్నాక డివిజన్ ఆధ్వర్యంలో లాలాపేట్ లో ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లాలాపేట్ మున్సిపల్ గ్రౌండ్‌లో మహనీయులు సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బోస్ స్వాతంత్ర్య పోరాటంలో చేసిన ఘనతను వారు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రామువర్మ, వెంకటేష్ గౌడ్, వీరన్న, సుక్కగణేష్ ముదిరాజ్, ఆకుల శ్రీనివాస్, వేణుయాదవ్, శషి, ఉపేందర్ యాదవ్, జయమ్మ, సత్తిరెడ్డి, మహిళా నాయకులతో పాటు ఎద్దు సుబ్బారావు తధితరులు పాల్గొన్నారు.

నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న మాజీ కార్పొరేటర్లు అలె.జితేందర్,పాశం సురేందర్, నాయకులు రూప్‌రాజ్,కుమార్‌లు

పాతబస్తీలో ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి

యాకుత్‌పుర.. హైదరాబాద్ పాతబస్తీలోని పలు ప్రాంతాలలో సోమవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ 126వ జయంతి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. మొగల్‌పుర డివిజన్ సుల్తాన్ షాహిలో ఉన్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి మాజీ కార్పొరేటర్లు అలె.జితేందర్,పాశం సురేందర్,సీనియర్ బిజెపి నాయకులు రూప్‌రాజ్,ఎం.కుమార్,కరంజయ, నరేష్ అవస్థి,పి.లక్ష్మణ్,శ్రీనివాస్,పద్మజ,శైలజ, రాఘవేంద్ర, రాఘవేంద్ర,జానకి రామ్,రాకేష్‌లు పూల మాలలు వేసి ఘన ంగా నివాళులు అర్పించారు. పాతబస్తీలోని పలు ప్రాంతాలలో ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాలను ఘనంగా బిజెపి నాయకులు,స్వచ్ఛంధ సంస్థలు నిర్వహించాయి.

ప్రభుత్వ సిటీ కళాశాలలో ఎబివిపి ఆధ్వర్యంలో.. ఎబివిపి చార్మినార్ శాఖ ఆధ్ వర్యంలో సోమవారం సిటీ కళాశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమం జరిగింది.నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్.యాదయ్య,డాక్టర్.శంకర్,కోఠి జిల్లా కన్వీనర్ కళ్యాణ్,నగర కార్యదర్శి నితిన్,ఉపాధ్యక్షులు గణేష్,రమేష్,రాహుల్,సుభాష్,శేఖర్,కవితతో పాటు పలువురు పాల్గొన్నారు.

కంటి వెలుగు పేదలకు ఒక వరం

మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

కంటి వెలుగు కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, ఎమ్మెల్యే ముఠాగోపాల్

ధర్నాచౌక్, జనవరి 23, ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం పేద ప్రజలకు ఒక వరమని మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ అన్నారు. సోమవారం ముషీరాబాద్ నియోజకవర్గంలోని భోలక్‌పూర్ తాళ్లబస్తీ కమ్యూనిటీహాల్‌లో నిర్వహిస్తున్న కంటి వెలుగు శిబిరాన్ని ఆయన స్థానిక ఎమ్మెల్యే ముఠా గోపాల్‌తో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాసయాదవ్ మాట్లాడుతూ పేద ప్రజల కంటిచూపు సంబంధిత సమస్యల పరిష్కారానికి దేశంలో ఎక్కడా ఎవ్వరూ చేయని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ 250 కోట్ల రూపాయలతో కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని, కంటి వెలుగు కార్యక్రమం ద్వారా ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులు, కంటి అద్దాలు ఉచితంగా అందివ్వటం జరుగుతుందని, ఎవరికైనా అవసరం అయితే ఉచితంగా కంటి ఆపరేషన్లు కూడా చేయించుకునే విధంగా ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని పేర్కొన్నారు. జూన్ 30 వరకు ప్రతి రోజూ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు ఈ శిబిరాలలో కంటి పరీక్షలు నిర్వహిస్తారని, ప్రజల అవసరాలకు బట్టి బస్తీలలో, గేటెడ్ కమ్యూనిటీలలో కూడా ఈ శిబిరాలు నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. పేద, మధ్య తరగతి ప్రజలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఈ కంటి వెలుగు శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎంసీ హరికృష్ణ, ఏఎంహెచ్ఓ మైత్రేయి, మెడికల్ అధికారులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

గణతంత్ర దినోత్సవంలో అంబేద్కర్ ఫోటో ఖచ్చితంగా పెట్టాలి

జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న సంఘం సభ్యులు

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 22, ప్రభాతవార్త : గణతంత్ర దినోత్సవంలో అంబేద్కర్ ఫోటో ప్రతి దగ్గర ఖచ్చితంగా పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం అన్నారు. ఈ మేరకు సోమవారం మేడ్చల్ మల్కాజగిరి జిల్లా అదనపు కలెక్టర్ ఏనుగు నర్సింహారెడ్డికి సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజు రాజ్యంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటాన్ని పెట్టకపోవడం అయనను అవమానించడమే అవుతుందన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వ విద్యాసంస్థలలో కూడా ఆయన పట్ల వివక్షత చూపిస్తున్నారని అన్నారు. రాజ్యాంగ రచనకు, ఆమోద ప్రక్రియలకు ఏ మాత్రం సంబంధంలేని వ్యక్తుల ఫోటోలు పెట్టి అంబేద్కర్‌ను విస్మరించడం సరైందికాదన్నారు. రాజ్యాంగం అమలులోకి వచ్చి 73 సంవత్సరాలు నిండుతున్న సందర్భంగా ఇలాంటి పరిస్థితి రావడం దేశానికే సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ప్రజా సంఘం మేడ్చల్ జిల్లా ఇంచార్జీ చేగూరి మహేందర్, నాయకులు మోడ్కే భీమ్, కాంబ్లే శంకర్, కాంబ్లే భాస్కర్, లవాడే శంభాజీ తదితరులు పాల్గొన్నారు.

ఛీఫ్ వార్డెన్ గా డా. కొర్రెముల శ్రీనివాస్‌రావు పదవీ కాలం మరో సంవత్సరం పొడగింపు

తార్నాక, జనవరి 23 ప్రభాతవార్త: ఉస్మానియా యూనివర్సిటీ ఛీఫ్ వార్డెన్‌గా పనిచేస్తున్న డా. కొర్రెముల శ్రీనివాస్ రావును మరో ఏడాది పాటు పదవీ కాలాన్ని పొడగిస్తూ వైస్ చాన్స్‌లర్ ప్రొ. రవీందర్ యాదవ్ ఉత్తర్వూలను జారీ చేశారు. ఈ మేరకు వైస్ చాన్స్‌లర్ సోమవారం డా. శ్రీనివాస్‌కు పత్రాన్ని అందజేశారు.

విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు

చార్మినార్,జనవరి 23 ప్రభాతవార్త : విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందని ఎం.బి.సి.జాతీయ అధ్యక్షులు దూదేకుల జాతీయ అధ్యక్షులు అబ్దుల్ సత్తార్ అన్నారు. పురానాపూల్‌లోని అప్జల్‌గంజ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు,పెన్నులు, మిఠాయిలు సోమవారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన అబ్దుల సత్తార్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని తెలిపారు.జాతీయ బి.సి.ప్రజా చైతన్య వేధిక, జాతీయ వడ్డెర సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్ పాఠశాలల సదు పాయాలు కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పి.ఎల్. పద్మజ,తెలుగు పండితులు డాక్టర్. ఎస్.విజయ్ భాస్కర్,సి.హరిశంకర్, సి.శివశంకర్,అశోక్ బాబు, సుచరిత, ఫాతిమా, బబిత,శ్రీనివాస్ పాల్గొన్నారు.

రూ.5లక్షలతో పార్కు అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్ పద్మావెంకటరెడ్డి

హైదరాబాద్, జనవరి 23 ప్రభాతవార్త: బాగ్‌అంబర్‌పేట డివిజన్ పరిధిలోని సోమసుందర్‌నగర్‌లోని ఎల్లిపెద్ది సతామహాలక్ష్మి పార్కులో రూ.55లక్షల అంచనా వ్యయంతో నిర్మించతలపెట్టిన పార్కు సుందరీకరణ, పలు అభివృద్ధి పనులను స్థానిక కార్పొరేటర్ పద్మావెంకటరెడ్డితో కలిసి అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ మాట్లాడుతూ అంబర్‌పేట నియోజకవర్గంలోని అన్ని పార్కులను దశలవారీగా అభివృద్ధి చేస్తున్నామని, ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం ఉండే విధంగా పార్కులో సుందరీకరణ పనులు, అబి .వృద్ధి ప నులు చేపడుతున్నామని, అందులో భాగంగానే వివిధ రకాల మొక్కలు నాటడం, పార్కుల్లో వృద్దులు, మహిళలు కూర్చోవడానికి బెంచీలు, వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేయడం, పార్కు చుట్టూ ప్రహరీగోడ నిర్మించడం, టైల్స్, పెయింటింగ్ వేయడం, పార్కు ముందు భాగంలో ఆర్చ్ నిర్మాణం వంటి అనేక పనులు చేపడుతున్నామని తెలిపారు. ఎల్లిపె

సమస్యలపై మాజీ కార్పొరేటర్‌కు వినతి

జీడిమెట్ల, జనవరి 23 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్‌నగర్ డివిజన్ పరిధికి చెందిన కాలనీలు, బస్తీల సంక్షేమ సంఘం సభ్యులు సోమవారం మాజీ కార్పొరేటర్ సురేష్‌రెడ్డిని తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు తమ కాలనీలు,బస్తీలలోని సమస్యలను సురేష్‌రెడ్డికి వివరించి వినతి పత్రాలు అందజేశారు. వెంటనే స్పందించిన సురేష్‌రెడ్డి అధికారులతో ఫోన్‌లో మాట్లాడి జీవన్‌జ్యోతినగర్, సుభాష్‌నగర్, ఆర్‌జికే సూరారం కాలనీ, పాండు బస్తీ తదితర ప్రాంతాలలో డ్రైనేజీ, మంచి నీటి పైపులైన్, పారిశుద్ధ్య సమస్యను త్వరగా పరిష్కరిం చాలని అధికారులకు సూచించారు.

ఉచిత యోగా శిక్షణ శిబిరం ఏర్పాటు

యోగా శిభిరంలో శిక్షణ ఇస్తున్న యోగా ట్రైనర్

పేట్‌బషీరాబాద్, జనవరి 23 ప్రభాతవార్త: నేటి పోటీ ప్రపంచంలో డబ్బు సంపాదనకై పరుగులు పెడుతూ ఆరోగ్యంపై శ్రద్ధ చూపకపోవడంతో ప్రజలు అనారోగ్యాల భారిన పడుతున్నారని యోగా ట్రైనర్ కె.రవిందర్‌రాజు అన్నారు.ఈనెల 28న రథసప్తమిని పురస్కరించుకొని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జీడిమెట్ల డివిజన్ పరిధి జీడిమెట్ల గ్రామంలోని సరోజినీ దేవి గార్డెన్‌లో సోమవారం శివోహం యోగా రీసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత యోగా శిక్షణ శిభిరం నిర్వహించారు. ఈ సందర్భంగా యోగా ట్రైనర్ రవీందర్‌రాజు మాట్లాడుతూ యోగా శిభిరానికి మంచి స్పందని వచ్చిందని, ఈ శిక్షణా శిభిరంలో 6రోజుల పాటు ఆసనాలు, సూర్యనమస్కారాలు, ప్రాణాయామంపై శిక్షణ పొందవచ్చునన్నారు. ఆసక్తి ఉన్నవారు ఎవరైనా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

పిల్లలు చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించాలి

చిక్కడపల్లి, జనవరి 23 ప్రభాతవార్త: చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో రాగఫైన్ ఆర్ట్స్ అకాడమి, గానసభ సంయుక్త ఆధ్వర్యంలో రాగ నాట్యఉత్సవ కార్యక్రమం జరిగింది. చిన్నారులు సంగీత కచేరి, భరతనాట్యం అందరిని ఆకట్టుకుంది. నృత్యగురువు, సంస్థ నిర్వాహకురాలు రాగ రంజనిలను అతిథులు సత్కరించారు.

కళాశాలలో సమన్వయ్ ఫెస్ట్

పేట్‌బషీరాబాద్, జనవరి 23 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పేట్‌బషీరాబాద్‌లోని శివ శివాని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ కళాశాలలో ఈనెల 24,25 తేదీలలో సమన్వయ్ ఫెస్ట్‌ను నిర్వహించనున్నట్లు కళాశాల ప్రెసిడెంట్ ఆర్తి సంపతి ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సమన్వయ్ మేనేజ్‌మెంట్ ఫెస్ట్‌కు వివిధ ప్రాంతాల నుంచి సుమారు 2వేల మంది విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు.రెండు రోజుల పాటు జరిగే ఈ ఫెస్ట్‌లో శ్రేష్ఠ ది యంగ్ మేనేజర్ ఈవెంట్ విజేతలకు ఎలక్ట్రిక్ బైక్‌ను, వివిధ ఈవెంట్లలో గెలుపొందిన విజేతలకు సత్రాజ్ ఆఫ్ సమన్వయ్ ట్రోఫీని ప్రధానం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హెడ్ పీపుల్ డెవలప్‌మెంట్ జె.వెంకట్, అపర్ణ కన్‌స్ట్రక్షన్స్ ప్రతినిధులు పాల్గొననున్నారు.

సుభాష్‌నగర్ డివిజన్‌లో ఘనంగా నేతాజీ జయంతి

నేతాజీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్

జీడిమెట్ల, జనవరి 23 ప్రభాతవార్త: నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం సుభాష్‌నగర్ డివిజన్ పరిధి సుభాష్‌నగర్ ఆటోస్టాండ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నేతాజీ జయంతి వేడుకలకు సోమవారం మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేసి సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో నేతాజీ క్రియాశీలకంగా వ్యవహరించారని, ఇండియన్ ఆర్మీని స్థాపించి బ్రిటీష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిన గొప్ప యోధుడని కొనియాడారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తితో తెలంగాణలో కేసీఆర్ నిరంకుశ పాలన ప్రభుత్వాని బొందపెట్టాలని బీజేపి శ్రేణులు, యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపి అసెంబ్లీ కన్వీనర్ బుచ్చి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు గరిగె శేఖర్‌ముదిరాజ్, ఆటోస్టాండ్ అసోసియేషన్ వ్యవస్థాపకులు నర్సింగరావు, బీజేపి నాయకులు, ఆటోస్టాండ్ సభ్యులు పాల్గొన్నారు.

రోడ్డు కబ్జాను అడ్డుకోవడంలో కాప్రా టౌన్ ప్లానింగ్ అధికారుల విఫలం

నాచారం, జనవరి 23 ప్రభాతవార్త: నాచారం డివిజన్ పరిధిలోని గొల్ల ముత్యాలు బావి కాలనీలో రోడ్డు కబ్జా చేస్తున్నవారి పట్ల టౌన్‌ప్లానింగ్ అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని స్థానికులు ఎండి ఆశ, ఎండీ సమద్ ఆరోపించారు. గొల్లముత్యాలు కాలనీలో కొందరు రోడ్డును కబ్జా చేశారని ఆరోపిస్తూ సోమవారం టౌన్ ప్లానింగ్ అధికారులకు వినతిపత్రాన్ని అందజేసినట్లు చెప్పారు. 30 అడుగుల ఉండాల్సిన రోడ్డును 26 అడుగులు మాత్రమే మిగిలించారని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. నాలుగు అడుగుల వెడల్పులో రోడ్డును తవ్వుతున్నారని అధికారులకు చెప్పారు. తాము అధికారులకు విషయంపై ఫిర్యాదు చేస్తే అక్రమ దారులు తమను బెదిరింపులకు పాల్పడుతున్నారని మీడియా ముందు వారు వాపోయారు. రోడ్డు కబ్జాను అడ్డుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

సంక్షేమ సంఘం సభ్యులు అభివృద్ధికి పాటుపడాలి : ప్రభుత్వవిప్ గాంధీ

సంఘం సభ్యులను సన్మానిస్తున్న గాంధీ

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 23, ప్రభాతవార్త : సంక్షేమ సంఘాలు అభివృద్ధికి పాటుపడాలని ప్రభుత్వవిప్ అరికెపూడి గాంధీ సూచించారు. కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని ప్రగతినగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు నూతనంగా ఎన్నుకోబడిన కాలనీ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు ప్రభుత్వవిప్ అరికెపూడి గాంధీని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ ప్రగతి నగర్ అసోసియేషన్ వాసులు కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని చెప్పారు. ఏ చిన్న సమస్య ఐనతన దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తానని నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యులు కాలనీ వాసులందరికీ ఎల్లవేళల అందుబాటులో ఉంటూ కాలనీ సమస్యలపై స్పందిస్తూ, ప్రతి ఒక్కరు సమిష్టిగా కలిసి కాలనీ అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు లక్ష్మీనారాయణ, బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఊట్ల చంద్రారెడ్డి, ఎల్లం నాయుడు, కనకారెడ్డి, విఠల్, ప్రగతినగర్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గణపతి, ఉపాధ్యక్షులు సత్తయ్య, జనరల్ సెక్రటరీ విజయ్‌కుమార్, జాయింట్ సెక్రటరీ సాయికిరణ్, క్యాషియర్ తులసిదాస్, కాలనీవాసులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మహిళలకి సముచితమైన స్థానము కల్పిస్తుంది

టిపిసిసి సభ్యులు డా.సత్యంశ్రీరంగం

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 22, ప్రభాతవార్త : మహిళలకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు సముచిత స్థానం కల్పిస్తూవస్తోందని టిపిసిసి రాష్ట్ర నాయకులు డాక్టర్ సత్యంశ్రీరంగం పేర్కొన్నారు. తెలంగాణ మహిళ కాంగ్రెస్ మేడ్చల్ జిల్లా అధ్యక్షురాలిగా నియమించినందుకు రాజానోల లక్ష్మీని సత్యంశ్రీరంగం శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా సత్యంశ్రీరంగం మాట్లాడుతూ మహిళలకి కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటూ ప్రత్యేక స్థానం కల్పిస్తూ వస్తోందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు మంత్రి మండలిలో మహిళలకి ఎక్కువ స్థానాలను ఇచ్చి గౌరవం కల్పించింది కాంగ్రెస్ పార్టీయేనని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్పారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు దుర్గారాణి, జ్యోతి, రజిత, సంధ్య, అరుణయాదవ్, జోజోమ్మ, లక్ష్మీదేవి, కృష్ణరాజపుత్ తదితరులు పాల్గొన్నారు.

ఆంగ్లేయులను తరిమికొట్టిన నేతాజీ : జంపనప్రతాప్

నేతాజీకి నివాళులర్పిస్తున్న జంపనప్రతాప్ తదితరులు

కంటోన్మెంట్, జనవరి 23 ప్రభాతవార్త: ఆంగ్లేయుల పాలిట సింహస్వప్నం జరిపి భారతీయ పౌరుషానికి సుభాష్ చంద్రబోస్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. నేతాజీ 126వ జయంతిని పురస్కరించుకొని సోమవారం బోయిన్‌పల్లి నేతాజీ నగర్‌లో స్వామి వివేకానంద ఆసంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై నేతాజీ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. దేశం కోసం ఆయన చేసిన సాయుధ పోరాటాన్ని గుర్తు చేశారు. ఈ ఆసందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు స్వీట్లు అందజేశారు. ఈ కార్యక్ర మంలో నాయకులు పెరుక మహేందర్, అజిత్, టింకూగౌడ్, నర్సింగ్, నాగరాజు, భాస్కర్‌రెడ్డి, ముఖేశ్ యాదవ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు రోడ్డు భద్రతలపై అవగాహన ఉండాలి

కంటోన్మెంట్, జనవరి 23 ప్రభాతవార్త: రోడ్డు భద్రతలపై విద్యార్థులు చిన్న వయసు నుంచే తెలుసుకోవాలని మారేడ్‌పల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ యాధేందర్ తెలిపారు. రోడ్డు భద్రతల సూత్రాలపై పరేడ్ గ్రౌండ్ సమీపంలోని అక్షర వాగ్దేవి పాఠశాలలోని విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలపై పలు సూచనలు ఇచ్చారు.

షాక్ సర్క్యూట్ బాధితులకు బాసటగా కార్పొరేటర్

బాధితులను పరమార్శిస్తున్న స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు శాంతిసాయిజన్ శేఖర్

నాచారం, జనవరి 23 ప్రభాతవార్త: నాచారం రాఘవేంద్రనగర్ లో ప్రమాదవశాత్తు జరిగిన విద్యుత్ షాక్ సర్క్యూట్ కారణంగా నిరాశ్రయులైన బాధితులను కార్పోరేటర్, స్టాండింగ్ కౌన్సిల్ సభ్యురాలు శాంతి సాయిజన్ శేఖర్ పరమార్శించారు. బాధితులైన స్పప్న కుటుంబసభ్యులను వారు అధికారులతో కలిసి పరమార్శించి వెంటనే వారికి నిత్యవసర వస్తువులను అందజేశారు. షాక్ సర్క్యూట్‌లో కాలిన పుస్తకాలను, సర్టిఫికెట్లు, నిత్యవసర వస్తువులను చూసి వారు చలించిపోయారు. వారికి బాసటగా ఉంటామని హామినిచ్చారు. ప్రభుత్వం ద్వార వారిని ఆదుకోవాలని ఉప్పల్ తహసిల్దార్ గౌతమ్‌కుమార్‌కు చెప్పారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు మల్లేష్ యాదవ్, సాయిజన్ శేఖర్, విఠల్ యాదవ్, నరసింహ్మా, రవీందర్‌రెడ్డి, కైలాస్ పాల్గొన్నారు

కంటి వెలుగు పథకం దేశానికే ఆదర్శం

హోంశాఖ మంత్రి మహమూద్ అలీ

కార్యక్రమంలో పాల్గొన్న హోంమంత్రి మహమూద్ అలీ, హైదరాబాద్ పార్లమెంట్ బిఆర్ఎస్ ఇంఛార్జి పుస్తె శ్రీకాంత్

చార్మినార్, జనవరి 23 ప్రభాతవార్త : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమం దేశానికే ఆదర్శమని రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ అన్నారు. హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని కార్వాన్, బహదూర్‌పుర, చార్మినార్ అసెంబ్లీ నియోజకవర్గాలలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాలను సోమవారం ఆయన సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆరోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తున్నదని తెలిపారు.హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంఛార్జి పుస్తె శ్రీ కాంత్ మాట్లాడుతూ కంటి వెలుగు ప్రజలకు ఒక వరం లాంటిదని,ప్రతీ ఒక్కరూ కంటి వెలుగు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో పురానాపూల్ డివిజన్ కార్పొరేటర్ సున్నం రాజ్‌మోహన్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

సిఎంఆర్ఎఫ్ చెక్కును అందించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 23 ప్రభాతవార్త: నల్లకుంట డివిజన్‌కు చెందిన పావనీకి చెందిన పావనికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.54వేల చెక్కును కేంద్ర పర్యాటక, సాంస్కృతిక, ఈశాన్యరాష్ట్రాల వ్యవహారాల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ వై.అమృత సమక్షంలో అందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గౌతమ్‌రావు, బిజెపి ఎస్సీ మోర్చ ఉపాధ్యక్షుడు లక్ష్మణ్, జిల్లా మహిళా మోర్చ ప్రధాన కార్యదర్శి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకిచ్చిన వాగ్దానాలను బిఆర్ఎస్ పూర్తి చేస్తుంది : ఎమ్మెల్యే మాధవరం

వివేకానంద నగర్‌లో సిసిరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

యూసుఫ్‌గూడ, జనవరి 23, ప్రభాతవార్త : ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను పూర్తి స్థాయిలో పరిష్కరించేందుకు బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని విధాల కృషిచేస్తుందని ఎమ్మెల్యే మాదవరం కృష్ణారావు అన్నారు. సోమవారం డివిజన్ పరిదిలోని వివిధ బస్తీల కాలనీలలో రూ.3కోట్ల,65లక్షల వ్యయంతో సిసిరోడ్డు పనులకు స్థానిక కార్పోరేటర్ సబీహాగౌసుద్దీన్‌తో కలిసి శంకుస్థాపనలు చేశారు. వివేకానంద నగర్‌లోని రోడ్డు నెంబర్ 9లో రూ.72లక్షలతో సిసిరోడ్డు పనులకు, తులసీ నగర్ దేవాలయం వద్ద రూ.30లక్షలతో సిసి రోడ్డు పనులకు, గాయత్రి నగర్ లైబ్రరీ పార్కు వద్ద 52లక్షలతో సిసి రోడ్డుపనులకు, న్యూఅల్లాపూర్ చిల్లా దగ్గర రూ.72లక్షలతో సిసి రోడ్డు పనులు, శివాజి నగర్ దేవాలయం వద్ద రూ.32లక్షలతో సిసిరోడ్డు పనులకు, కెఎస్ఎన్ నగర్ ప్రభుత్వ పాఠశాల వద్ద రూ.35లక్షలతో సిసి రోడ్డుపనులకు శంకుస్థాపనలు చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈప్రాంతంలో దాదాపు పనులన్నీ పూర్తి అయ్యాయని ఒకప్పుడు ఈప్రాంతం ఎంతో అస్థావస్థంగా ఉండేదని నేడు పనులన్నీ పూర్తయ్యాయని ఈ ప్రాంతం అంతా అభివృద్ధిలో ముందుందన్నారు. అనంతరం డివిజన్ యువజన విభాగ అధ్యక్షులు దేవిరింటి మస్తాన్‌రెడ్డి, ఎమ్మెల్యేకు కార్పోరేటర్‌కు నోట్‌బుక్కులను అందజేశారు. ఈకార్యక్రమంలోనియోజకవర్గం మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎమ్‌డి గౌసుద్దీన్, డిఈ ఆనంద్, ఏయి రంజిత్, డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్షులు లింగాల ఆయిలయ్య, కోఆర్డినేటర్ వీరారెడ్డి, డివిజన్ యువజన అధ్యక్షులు దేవిరింటి మస్తాన్‌రెడ్డి,రోనంకి జగన్నాథం,డివిజన్ ప్రధానకార్యదర్శి పిల్లి తిరుపతి,నాగుల సత్యం,బ్రహ్మ,జాహేద్ షరీఫ్, మొగలిరాజు,శ్యామ్‌సుందర్‌రెడ్డి, రాజారెడ్డి, సతీష్‌రెడ్డి , ఆదినారాయణ, సుదాకర్, రామకృష్ణ, సందీప్, రామారావు, శ్రీనువాస్, కె మురళీ, కమ్మరి శ్రీను పాల్గొన్నారు.

మార్చిలో ఉత్తర తెలంగాణలో 10వేల మంది బీసీలతో బహిరంగసభ

చిక్కడపల్లి, జనవరి 23 ప్రభాతవార్త: బీసీలకు చట్టసభల్లో 27శాతం రాజకీయ రిజర్వేషన్‌లను చట్టబద్ధం చేసే విధంగా అన్ని జాతీయ, ప్రాంతీయ పార్టీలకు బీసీల ఓట్లపై అనివార్యతను ఏర్పరచి బలమైన దేశవ్యాప్త ఉద్యమ కార్యాచరణను రూపొందించడానికి బీసీ రాజ్యాధికార సమితి సన్నదమైందని సమితి కన్వీనర్ దాసుసురేశ్ వివరించారు. సోమవారం బాగ్‌లింగంపల్లిలోని సమితి కేంద్ర కార్యాలయంలో ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించింది. బీసీలకు అధికారం కోసం భవిష్యత్ ఉద్యమాలను తీవ్రతం చేస్తామని చెప్పారు. ఈ సంవత్సరం మార్చి నెలలో 10వేల మందితో బీసీలతో ఉత్తమ తెలంగాణ కేంద్రంగా భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయబోతున్నట్లు వివరించారు. దేశంలో, రాష్ట్రంలో రాజ్యాధికారం బీసీల జన్మహక్కు అని ఉద్ఘాటించారు. గత ఐదు సంవత్సరాల నుంచి దేశంలో బీసీలు ఈ సమాజానికి అవసరమైన కూడు, గూడు, గుడ్డను అందిస్తూ సమాజపు అవసరాలను తీరుస్తూ, అనేక సామాజిక అవమానాలను భరిస్తూ, తమ ఉత్పత్తి, సేవల ద్వారా ధనాన్ని, విలువను సృష్టిస్తూ ప్రభుత్వానికి టాక్సులుచెల్లిస్తూ తీవ్రమైన భారాన్ని, మోస్తున్నా, ఈ ప్రభుత్వాలకు బీసీల బాగోగులపై కనికరం కలగడం లేదన్నారు. మండల్ కమిషన్ సిఫార్సులను అనుసరించి బీసీలకు విద్యా, ఉద్యోగరంగాలలో 1992 నుంచి కొనసాగుతున్న 27శాతం రిజర్వేషన్‌లను ఇటీవలమోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తమ కేబినెట్‌లో సహితం అనుసరించడం ఆహ్వానించదగిన విషయమన్నారు. ఈ కార్యక్రమంలో సమితి వ్యవస్థాపక సభ్యులు వీజీఆర్ నారగోని, దొంత ఆనందం, రాష్ట్ర కమిటీ సభ్యులు హరీష్‌గౌడ్, బొంగు ముత్తయ్య యాదవ్, కృష్ణచందర్, కృష్ణయాదవ్, సోమేశ్, రవి పాల్గొన్నారు.

మైలార్‌దేవ్‌పల్లి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ ఉండని ప్రాంతాలు

చార్మినార్,జనవరి 23 ప్రభాతవార్త : మైలార్‌దేవ్‌పల్లి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మతులు కారణంగా మంగళవారం 10 ఉదయం నుంచి సాయంత్రం 4 గంటలు వరకు ప్రగతి నగర్,బృందావన్ కాలనీ,మైలార్‌దేవ్‌పల్లి గ్రామం,వినాయక నగర్,అలీనగర్,మొగల్స్ కాలనీ,పల్లె చెరువు,బండ్లగూడ,ఆశామాబాద్,మిలన్‌కాలనీ,క్రిస్టల్ టౌన్,సుభాస్ కాలనీ ఫేస్ వన్ టు,రాజీవ్ గాంధీ నగర్,శాంతినగర్,గణేష్ నగర్,నాగ మల్లయ్య వే బ్రిడ్జి,దుర్గానగర్,స్వప్న థియేటర్,,బి.కె.పురం,రిజ్వాన్ కాలనీ,షమా కాలనీ,జైన్ కాలనీ,శాస్త్రి పురం తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు రాజేంద్రనగర్ లైన్స్ ఎడిఇ మధు తెలిపారు.

మనలోని విశిష్ట ప్రతిభతోనే సమాజంలో గుర్తింపు

సిబిఐ మాజీ డైరెక్టర్ జేడీ లక్ష్మీనారాయణ

హైదరాబాద్, జనవరి 23, ప్రభాతవార్త: మనలోని విశిష్టమైన ప్రతిభను ఎప్పుడైతే గుర్తించగలుగుతామో అప్పుడు సమాజంలో మనకంటూ ఒక గుర్తింపు వస్తుందని సిబిఐ మాజీ డైరెక్టర్ జెడీ లక్ష్మీనారాయణ అన్నారు. ఈమేరకు సోమవారం జూబ్లీహిల్స్‌లోని అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన సమావేశంలో మలేషియా ప్రభుత్వ విశ్వవిద్యాలయం ఎంజిఎస్ఈబి, యుఎంకె నంది రామేశ్వర్‌రావును రియల్‌ఎస్టేట్ నిపుణుడిగా ఎంపిక చేసి సీనియర్ ఫ్యాకల్టీగా చేర్చింది. విదేశీ యూనివర్సిటీచే దృవీకరించడమే రియల్ ఎస్టేట్ మేనేజ్‌మెంట్ కోర్సులను అభివృద్ధి చేయడానికి ప్రత్యేక సహకారం కోసం విశ్వవిద్యాలయం ఎంఓయూ చేసుకుంది. దీనికి ముఖ్యఅతిథిగా జేడీ లక్ష్మీనారాయణ, సీనీనటుడు మురళీమోహన్ తదితరులు హాజరయ్యారు. ఈసందర్భంగా ఇంటర్నేషనల్ మెనేజ్‌మెంట్ కోర్సుల బ్రోచర్‌ను ఆవిష్కరించారు. లక్ష్మీణారాయణ మాట్లాడుతూ సమాజం ఎప్పుడు ప్రతి వ్యక్తి సాధారణ వ్యక్తిగాలే ఉండాలని కోరుకుంటుంది. మన ఎంచుకున్న రంగంల్లో ఎవరూ చేయని పనిచేస్తూ సాహసం చేసినప్పుడు మనకంటూ ప్రత్యేక గురినతంపు వస్తుందన్నారు. ఈకార్యక్రమంలో వైస్ ఛాన్స్‌లర్ సీతారామారావు, మలేషియా యూనివర్సిటీ డిప్యూటీవైస్ ఛాన్స్‌లర్ నిక్ మెహెరన్ పాల్గొన్నారు.

రసరంజని మహత్తర పౌరాణిక నాటకం గుణనిధి : డా. కె.వి.రమణాచారి

రవీంద్రభారతి, జనవరి 23 ప్రభాతవార్త : ప్రతీనెలా నాటకం-ప్రేక్షకుడికి వినోదం, నటుడికి ఆనందం... అదే మాబాట, మామాట నినాదంతో ప్రతీనెలా నాటక ప్రదర్శనలు నిర్వహిస్తున్న రంగస్థల రంగాన్ని విశేషంగా ప్రోత్సహిస్తున్న రసరంజని సంస్థ ఆధ్వర్యంలో సిఎస్ఆర్. కళామందిరం నాగోలు, హైదరాబాద్ వారి సమర్పణలో మహత్తర పౌరాణిక నాటకం గుణనిధి ప్రదర్శించనున్నట్లు తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, రసరంజని అధ్యక్షుడు డా. కె.వి.రమణాచారి తెలిపారు. రాజనాల సత్య పర్యవేక్షణలో శ్రీనాథ కవిసార్వభౌముని కాశీఖండం మూలకథగా, డా. కొట్టే వెంకటాచార్యులు దర్శకత్వంలో రూపొందిన ఈ నాటకాన్ని 25 బుధవారం రాత్రి 6గంటలకు రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ప్రదర్శిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. రాజపురోహితుడైన యజ్ఞుడ త్తుడు అనే సోమయాజికి లేకలేక పుట్టిన సంతానం గుణనిధిని తల్లి ఎంతో గారాబంగా పెంచుతూ అక్షరాభ్యాసం తర్వాత గురుకులం వెళ్లినవాడు తర్వాత చెడుస్నేహాలు పెంపొందించుకుని చదువు అశ్రద్ధ చేసినా విషయం తెలిసి కూడా తండ్రి సోమయాజులకు తెలియకుండా జాగ్రత్తపడుతూ కాలంగడిచేకొద్దీ గుణ నిధికి వివాహం జరుగడం, దుర్వశనాలకు లొంగిపోయి ఆఖరికి బికారిగా మారి, ఆఖరికి ఆకలిని తీర్చుకోడానికి దొంగతనానికి పాల్పడగా రాజభటులు బాణాలతో గుణనిధిని చంపుతారు.

బాల్యంలో తల్లిదండ్రులు పిల్లల్ని నిర్లక్ష్యం చేస్తే జరిగే పరిణామాలను కళ్లకుకడుతూ సందేశాత్మకంగా సాగిన ఈ నాటకంలో ప్రధాన పాత్ర ల్లో వెంకటసాయిచందు, సూర్యప్రకాష్, కృష్ణ, డా. కొట్టే వెంకటాచార్యులు, జి.మనుప్రియ, సావిత్రి తదితరులు నటిస్తున్న ఈ గుణనిధి నాటకాన్ని అధికసంఖ్యలో రంగస్థలప్రియులు, ఔత్సాహిక ప్రేక్షకులు విచ్చేసి, ఆస్వాదించి కళాకారులను ప్రోత్సహించాలని డా. కె.వి.రమణాచారి కోరారు.

వార్త CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, HAFEEZ BIN ALI HAFEEZ, R/o. H.No. 18-11-67/16/5, BARKAS, CHANDRAYANGUTTA, HYD, CHANGED MY NAME AS HAFEEZ BIN ALI S/o.ALI BIN ABDULLAH AZIZ.

★ I, AYESHA, R/o.H.No.18-11-67/16/5, BARKAS, CHANDRAYAN GUTTA, HYD, CHANGED MY NAME AS AYESHA BEGUM W/o.HAFEEZ BIN ALI.

★ I, ASFIA IBRAHIM YOUNUS, R/o.H.No.22-1-725/6, NOOR KHAN BAZAR, HYD, CHANGED MY NAME AS ASFIA IBRAHIM W/o.MOHAMMED YOUNUS HUSSAIN.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
'ఇ' ప్రాక్యూర్‌మెంట్ ప్రకటన

సిట్ నం. 41/EE-30/SDZ/GHMC/2022-23 తేదీ: 23.01.2023
ప్రకటన వివరములను https://tender.eprocurement.gov.in 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫారంలో లాగిన్ అయ్యి చూడవచ్చును. కార్యక్రమ వివరములు దిగువనివ్వబడినవి. పనిపేరు: GHMC, సికింద్రాబాద్ జోన్, సర్కిల్-30, బేగంపేట యందలి మినిస్టర్ రోడ్‌లో జలివల భారీ అగ్నిప్రమాదానికి గురై బలహీనపడిన డెక్కన్ కార్పొరేట్ భవనాన్ని అధునాతన పరికరాలు ఉపయోగిస్తూ కూల్చివేయడం, కంటూ రీలుగ రూ.లక్షలలో: 41.00, టెండ్ డాక్యుమెంట్ డౌన్‌లోడింగ్ ప్రారంభసమాయం తేది మరియు సమయము: 24.01.2023న ఉ.10.30గం.లు, 25.01.2023న ఉ.10.30గం.లు. సంబంధిత అధికారి శ్రీ సుదర్శన్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, చిరునామా మరియు సెల్ నెం.9849906750.
DIPR.No.11736-PP/CL/Advt/1/2022-23 తేదీ: 23.01.2023 సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-30, బేగంపేట.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహాన

ప్రజాహితం... ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి లక్ష్యం

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

సైదాబాద్, జనవరి 23 ప్రభాతవార్త: ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి మార్నింగ్ వాక్‌ను ప్రారంభించి 36 సంవత్సరాలవుతున్న సందర్భంగా హస్తినాపురం డివిజన్ సత్యదేవ్‌ఎన్‌క్లేవ్‌లో సోమవారం జరిగిన కార్యక్రమంలో స్థానికులు ఎమ్మెలే ్యను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మౌళిక సదుపాయాలకు అధిక ప్రాధాన్యతను ఇస్తూ నియోజకవర్గంలోని సమస్యలన్నింటిని ప్రాధాన్యతా క్రమంలో పరిష్కరిస్తూ ముందుకు వెళ్తున్నామన్నారు. 36 ఏళ్ల క్రితం ప్రారంభించిన మార్నింగ్ వాక్‌ను నేటికి కొనసాగిస్తున్నానని, సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కరించడానికి మార్నింగ్ వాక్ దోహదపడుతుందన్నారు. భవిష ్యత్తులో ట్రాఫిక్ సమస్య అనేది చాలా తీవ్రంగా ఉండనుందని, దీన్ని దృష్టిలో పెట్టుకుని ఎల్‌బినగర్ లో అండర్ పాస్‌లు, ఫ్లైఓవర్‌ల నిర్మాణం చేపడుతున్నామని, జంక్షన్లను వెడల్పు చేస్తున్నామన్నారు. ఈ ఏడాది చివరికల్లా ఎల్‌బినగర్ రూపు రేఖలు మారిపోనున్నాయని, సిగ్నల్ ఫ్రీ రహితంగా మారనుందన్నారు. దేశంలోనే అత్యధిక పార్కులు ఎల్‌బినగర్‌లో ఉన్నాయని, మరో 23 పార్కులు త్వరలోనే అందుబాటులోకి రానున్నాయన్నారు. ఓవైసీ నుంచి నాగోలు వరకు ఫుట్‌పాత్, సైకిల్ ట్రాక్ రానుందన్నారు. రూ.113 కోట్లతో నియోజకవర్గంలో ఎస్ఎన్‌డిపి పనులు జరుగుతున్నాయన్నారు. ఎల్‌బినగర్‌ను ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతున్నామన్నారు. అంతకుముందు పలువురు వక్తలు మాట్లాడుతూ సూర్యుడి కంటే ముందే నియోజకవర్గ ంలో ప్రతిరోజు పాదయాత్ర ప్రారంభించి సమస్యల పరిష్కారంలో నిమగ్నమవుతారని, ఇది కేవలం ఒక్క సుధీర్‌రెడ్డికే సాధ్యమవుతుందన్నారు. ప్రజాహితమే లక్ష్యంగా పార్టీలకతీతంగా ఎల్‌బినగర్‌ను అభివృద్ధి పథంలో ముందంజ లో ఉంచుతున్నారన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ సుజాతనాయక్, సీనియర్ నాయకులు గజ్జల మధుసూధన్‌రెడ్డి, గోపిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షుడు సత్యంచారి, నారగోని శ్రీనివాస్‌యాదవ్, శ్రీనివాస్‌నాయక్, మేరెడ్డి ఉదయ్‌కుమార్‌రెడ్డి, నాగిరెడ్డి, అనిత, విజయ్, శేషగిరిరావు పాల్గొన్నారు.

షెట్టర్లను ప్రారంభించిన ఎమ్మెల్యే

ఆలయ ఆవరణలో షెట్టర్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి

నేరేడ్‌మెట్ జనవరి 23 ప్రభాతవార్త: మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని ఓల్డ్ నేరేడ్‌మెట్ శ్రీ కాశీ విశ్వనాథ్ దేవాలయ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన షెట్టర్లను సోమవారం ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తులకు పూజా సామాగ్రిని అందించడానికి ఈ షెట్టర్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్, ఆలయ కమిటీ చైర్మన్ వెంకట్‌రావు, అధ్యక్షులు లక్ష్మణ్‌రావు, గంగాధర్, క్రిష్ణ, గణేష్, రమేస్, బిఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్,సూరి, బాలక్రిష్ణ, గంగాధర్, సంతోష్, రాందాస్ తదతరులు పాల్గొన్నారు.

మల్కాజిగిరి డివిజన్ పరిధిలో... మల్కాజిగిరి డివిజన్ పరిధిలోని ఈస్ట్ ఆనంద్ భాగ్ మెయిన్‌రోడ్డు, ఎన్ఎండిసి కాలనిలోని మెయిన్‌రోడ్డు రూ. 18 లక్షలతో చేపట్టిన రోడ్డు విస్తరణ పనులకు ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, కార్పొరేటర్ ప్రేమ్‌కుమార్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం ఎన్ఎండిసి కాలనీలో మిలటరీ ఏరియాలో ఉన్న శివాలయాన్ని సందర్శించి ఎమ్మెల్యే, కార్పొరేటర్ స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏతా శ్రీకాంత్, వర్క్ ఇన్స్‌పెక్టర్ రజినికాంత్, మాజీ కార్పొరేటర్ జగదీష్ గౌడ్, రామూయాదవ్, సత్యనారాయణ, సంపత్‌రావు, సంతోష్ రాందాస్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ఉప్పల్ విజయపురికాలనీ కమిటి ఎన్నిక

ఉప్పల్, జనవరి 23 ప్రభాతవార్త : ఉప్పల్ విజయపురికాలనీ వెల్ఫేర్‌అసోసియేషన్ కమిటి కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.విజయపురికాలనీ కమ్యూనిటిహాల్‌లో జరిగిన సమావేశంలో కొత్త కమిటిని ఎన్నుకుంటూ తీర్మానించారు. కాలనీ అధ్యక్షునిగా పి.నర్సిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎం. మహేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షునిగా జి.వెంకటే ష్, సంయుక్త కార్యదర్శులుగా ఎస్.బిక్షంరెడ్డి, పి.నరసింహారెడ్డి,ఎస్. మాధవరెడ్డి, కార్యనిర్వహక కార్యదర్శులుగా శ్రీపతి నరేందర్‌రెడ్డి, పి.ప్రభాకర్‌రెడ్డి, కోశాధికారిగా ఎం.ప్రవీణ్, సలహాదారులుగా డి.లింగారెడ్డి, జి.సహోదర్‌రెడ్డి, సత్యనారాయణ, రాజిరెడ్డి, టి.రాణి, కమిటి సభ్యులుగా మోహన్, కె.వెంకటేష్‌యాదవ్, శ్రీనివాస్‌రెడ్డి, భార్గవ్, శ్రీకాంత్, సుబ్బారావు, రజనీకాంత్‌లు ఎన్నికైనట్లు కమిటి అధ్యక్ష, కార్యదర్శులు తెలిపారు.

సిఐటియు అబ్దుల్లాపూర్‌మెట్ మండల నూతన కమిటీ ఎన్నిక

అబ్దుల్లాపూర్‌మెట్ మండల సిఐటియు నూతన కమిటీ దృశ్యం

అబ్దుల్లాపూర్‌మెట్, జనవరి 23, ప్రభాతవార్త : అబ్దుల్లాపూర్‌మెట్ మండల కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో సిఐటియు మండల మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు డి.జగదీష్ హాజరై మాట్లాడుతూ సిఐటియు ఎర్రజెండా, కార్మికులకు నిరంతరం అండగా ఉంటూ వారి సమస్యల కోసం పోరాటం చేస్తుందన్నారు. కార్మికులందరూ ఐక్యమత్యంతో ఉండి సమస్యల సాధన కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సిఐటియు నూతన కమిటీ మండల కన్వీనర్‌గా ఏర్పుల నరసింహతోపాటు 11 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నరసింహ మాట్లాడుతూ మండలంలో కార్మికులకు సమస్యలు వస్తే అక్కడకు వెళ్లి సమస్యలు పరిష్కరించడంలో సిఐటియు ముందుంటుందని, రాబోయే కాలంలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఉధృతమైన పోరాటాలు కొనసాగిస్తామని అన్నారు.

షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాభివృద్ధికి కృషి

అంజనేయగౌడ్‌ను సన్మానిస్తున్న శ్రీనివాసరావు

మలక్‌పేట, జనవరి 23, ప్రభాతవార్త : షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాభివృద్ధికి కృషి చేస్తున్నామని రంగారెడ్డి జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కరెడ్ల శ్రీనివాసరావు పేర్కొన్నారు. తెలంగాణ స్పోర్ట్ అథారిటీ చైర్మన్‌గా నియమితులైన డాక్టర్ ఆంజనేయగౌడ్‌ను శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ అసోసియేషన్ ద్వారా షటిల్ బ్యాడ్మింటన్ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో క్రీడలను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తున్నామని ఆంజనేయ గౌడ్ పేర్కొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.లక్ష్మణ్, యువన్‌బాబు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

దశలవారీగా వార్డుల అభివృద్ధి : అనురాధ

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న చైర్‌పర్సన్ అనురాధ, ఐలయ్య

తుర్కయంజాల్, జనవరి 23, ప్రభాతవార్త : తుర్కయంజాల్ మున్సిపాలిటీలోని కాలనీల అభివృద్ధికి సహకరిస్తానని తుర్కయంజాల్ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ రాంరెడ్డి అన్నారు. సోమవారం కమ్మగుడ పరిధిలో నవభారత్ కాలనీ, అండర్ డ్రైనేజ్, ప్రగతినగర్‌కాలనీ పేస్ టు లో మిషన్ భగీరథ పైప్‌లైన్, సీసీ కెమెరాలు, వివిధ అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కోశికే ఐలయ్యతో కలిసి చైర్‌పర్సన్ అనురాధ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి కాలనీలో ఉన్న సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తానని, అభివృద్ధి కార్యక్రమాల్లో తనవంతు సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, హన్మంతుగౌడ్, శ్రీనివాస్, రాజునాయక్, వేముల శంకర్, పాషా తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక స్వావలంబనకు కృషి

కుషాయిగూడ, జనవరి 23 ప్రభాతవార్త : కాప్రా సర్కిల్ ప్రాజెక్ట్ ఆఫీసర్‌గా బింగి శ్రీనివాస్ బాధ్యతలు తీసుకోనున్నారు. జిహెచ్ఎంసి కుత్బుల్లాపూర్ సర్కిల్లో ప్రాజెక్ట్ ఆఫీసర్ గా పని చేస్తున్న శ్రీనివాస్ను కాప్రా సర్కిల్ కు బదిలీ చేస్తూ జిహెచ్ ఎంసి కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో కాప్రా సర్కిల్‌లో శ్రీనివాస్ బాధ్యతలు తీసుకోనున్నారు. గతంలో పిఓగా శ్రీనివాస్ సేవలు అందించారు.

మహిళలకు ఉచిత టైలరింగ్, బ్యూటిషియన్ కోర్సులు

తుర్కయంజాల్, జనవరి 23 ప్రభాతవార్త : తుర్కయంజాల్ మున్సిపాలిటీ మునగనూర్ వార్డ్ కార్యాలయంలో కౌన్సిలర్ వేముల స్వాతి అమరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో మహిళల కోసం ఉచిత టైలరింగ్, బ్యూటిషియన్ కోచింగ్ సెంటర్‌ను ప్రారంభించారు. మహిళలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వేముల దీప్తి, శశికళ, రంగలక్ష్మి, కాలనీల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య సంరక్షణకు యోగ, ధ్యానం దోహదపడతాయి

మలక్‌పేట, జనవరి 23, ప్రభాతవార్త : ఆరోగ్య సంరక్షణకు యోగ, ధ్యానం ఎంతో దోహదపడుతుందని ప్రముఖ అంతర్జాతీయ యోగా గురువులు ఆనంద్ రాజేంద్రన్, శ్రీనివాసరావులు పేర్కొన్నారు. మలక్‌పేట నల్గొండ చౌరస్తాలోని ఎస్ఎస్‌గార్డెన్స్‌లో ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దివ్య సమాజ్ నిర్మాణ ముగింపు కార్యక్రమంలో వారు ప్రసంగిస్తూ యోగ, ధ్యానంతో చక్కటి ఆరోగ్యం చేకూరుతుందని ప్రతి ఒక్కరూ యోగ సాధన చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎబిసి సభ్యులు దడువై రాధాకృష్ణ, దడువై శిల్ప, యోగి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విజయపురి కాలనీలో కొత్త ఓటరు నమోదుకు మంచి స్పందన ..రాజేష్‌గౌడ్

తార్నాక, జనవరి 23 ప్రభాతవార్త: విజయపురి కాలనీలో నూతన ఓటరు నమోదుకు కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన ఉందని టీఆర్ఎస్ సీనియర్ నాయకులు రాజేష్‌గౌడ్ పేర్కొన్నారు. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన ఆదేశాల మేరకు తార్నాక విజయపురి కాలనీలో రాజేష్‌గౌడ్ ఆధ్వర్యంలో కొత్త ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమం అనంతరం సోమవారం ఓటరు ధరఖాస్తు ఫాంలను సికింద్రాబాద్ సర్కిల్ డిసీ దశరథకు రాజేష్ గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓటరు నమోదు ఇంచార్జి బుజెందర్, రాజేష్ తధితరులు పాల్గొన్నారు.

మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ యూత్ వింగ్ అధ్యక్షునిగా పవన్‌కుమార్

సరూర్‌నగర్, జనవరి 23 ప్రభాతవార్త: మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ యువజన విభాగం అధ్యక్షునిగా మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌కు చెందిన 10వ డివిజన్ కార్పొరేటర్ ముద్ద పవన్‌కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు భారీ ర్యాలీ నిర్వహించిన పవన్ మంత్రి చేతుల మీదుగా నియామకపు ఉత్తర్వులు అందుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, మాజీ ఎంపిపి జిల్లెల కృష్ణారెడ్డి, అర్కల భూపాల్‌రెడ్డి, నాయకులు బేర బాలకిషన్, అర్కల కామేష్‌రెడ్డి, నాగనందీశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ దేవాలయంలో జెఎసి చైర్మన్ ప్రత్యేక పూజలు

సైదాబాద్, జనవరి 23 ప్రభాతవార్త: చారిత్రక నేపథ్యం కలిగిన కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయాన్ని తెలంగాణా రాష్ట్ర అర్చక ఉద్యోగ జెఎసి చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ, రాష్ట్ర దేవాదాయ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు కాండూరి కృష్ణమాచారి, జెఎసి ఉపాధ్యక్షుడు రాజేశ్వర శర్మలు సందర్శించి స్వామివారికి పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ అర్చకులు వారిని ఘనంగా సన్మానించి స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జెఎసి గౌరవ సలహాదారులు కుర్మేటి అంబయ్య, అర్చక ఉద్యోగుల జెఎసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కందాళ సంతోష్ కుమార్, పి.శంకరశర్మ, సంతోష్ కుమార్ శర్మ, జైశంకర్ శుక్లా, ప్రవీణ్‌కుమార్ శర్మ, సిబ్బంది వెంకటయ్య, శ్రీనివాస్‌రావు, శ్రీనివాసులు, వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

బాలాపూర్ పెద్ద చెరువు సుందరీకరణ పనులు ప్రారంభం

పనులు ప్రారంభించిన మంత్రి సబితారెడ్డి, ఎంపి గడ్డం రంజిత్‌రెడ్డి: చిత్రంలో మేయర్, డిప్యూటీ మేయర్

సరూర్‌నగర్, జనవరి 23 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ కార్పొరేషన్‌లోని బాలాపూర్ పెద్ద చెరువు సుందరీకరణ పనులు సోమవారం ప్రారంభమయ్యాయి. రూ.4 కోట్ల వ్యయంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ సుందరీకరణ పనుల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పి.సబితా ఇంద్రారెడ్డి, చేవెళ్ళ పార్లమెంట్ సభ్యుడు డాక్టర్ గడ్డం రంజిత్‌రెడ్డిలు బడంగ్‌పేట్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్, కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్‌రెడ్డి, బండారి మనోహర్, కో-ఆప్షన్ సభ్యుడు గుండోజు రఘునందనాచారి, పలువురు అధికారులు, నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ కృష్ణమోహన్‌రెడ్డి, హెచ్ఎండిఎ అధికారులలతో పాటు నాయకులు బొర్ర జగన్‌రెడ్డి, వంగేటి లక్ష్మారెడ్డి, పోరెడ్డి వెంకట్‌రెడ్డి, కళ్లెం ఎల్లారెడ్డి, తూళ్ళ నరహరిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల రహిత కాలనీగా తీర్చిదిద్దుతా

వివిఎన్‌రెడ్డి కాలనీ నూతన కార్యవర్గ సమావేశ దృశ్యం

కుషాయిగూడ, జనవరి 23 ప్రభాతవార్త : కాలనీలో సమస్యలను పరిష్కరించి సమస్యల రహిత కాలనీగా రూపొందిస్తానని వివిఎన్ రెడ్డి నగర్ కాలనీ రెసిడెన్సి సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సప్పిడి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. కాప్రా సర్కిల్ పరిధిలోని చర్లపల్లి డివిజన్ వివిఎన్‌రెడ్డినగర్ కాలనీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సప్పిడీ శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, గౌరవ అధ్యక్షులు రామిరెడ్డి మోహన్‌రెడ్డి, ఉపాధ్యక్షులు వాసుదేవారెడ్డి, చంద్రయ్య, రంగారెడ్డి, జాయింట్ సెక్రెటరీ లో హనుమంత్ రెడ్డి, కిషోర్, సూర్య భార్గవ బాలరాజ్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు బుచ్చిరెడ్డి వరప్రసాద్, బాల్‌రెడ్డి, లక్ష్మణ్‌సింగ్, రామ్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డితోపాటు తిమ్మయ్య, లక్ష్మణాచారి, జయదేవ్, నాగేష్, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమస్యల తీవ్రతను బట్టి నిధులు కేటాయిస్తాం : చైర్‌పర్సన్ స్వప్న

హయత్‌నగర్, జనవరి 23 ప్రభాతవార్త: పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ తట్టిఅన్నారం గ్రామం 13వ వార్డులో 10 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్న సీసీరోడ్డు పనులకు సోమవారం చైర్‌పర్సన్ చెవుల స్వప్న కౌన్సిలర్ మద్ది నరేందర్‌రెడ్డితో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమస్యల తీవ్రతను బట్టి నిధులను కేటాయించి ప్రజల ఇబ్బందులను తొలగిస్తామన్నారు. కార్యక్రమంలో వైస్‌చైర్‌పర్సన్ సంపూర్ణారెడ్డి, డీఈఈ అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

క్రీడలతో చక్కటి ఆరోగ్యం : భాగ్యలక్ష్మి

కార్యక్రమంలో ప్రసంగిస్తున్న కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

మలక్‌పేట, జనవరి 23, ప్రభాతవార్త : క్రీడలతో చక్కటి ఆరోగ్యం చేకూరుతుందని మూసారాంబాగ్ డివిజన్ కార్పొరేటర్ బొక్క భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. దిల్‌సుక్‌నగర్ షటిల్ ప్లేయర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దిల్‌సుక్‌నగర్ ఎస్‌బి హెచ్ కాలనీ జిహెచ్ఎంసి ప్లే గ్రౌండ్‌లో నిర్వహిస్తున్న 17వ ఇన్విటేషనల్ రిపబ్లిక్ డే బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌ను ఆదివారం టూరిజం కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తతో కలిసి ప్రారంభించారు. ఈ సందర ్భంగా వారు మాట్లాడు తూ షటిల్ బ్యాడ్మింటన్ క్రీడాభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలను అందిస్తామన్నారు. బ్యాడ్మింటన్ టోర్నమెంట్ 25వ తేదీవరకు నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ చైర్మన్ సామ ప్రభాకర్‌రెడ్డి, అధ్యక్షులు దేవిడి శ్రీనివాస్‌రెడ్డి, సభ్యులు కె.శ్రీనివాస్‌రెడ్డి, అనిల్‌జాదవ్, కరెడ్ల శ్రీనివాసరావు, లక్ష్మారెడ్డి, రాజగోపాల్, వెంకటేషం తది తరులు

స్వర్ణకారుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వ కృషి: ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి మెమెంటోను అందజేస్తున్న రాఘవాచారి

సైదాబాద్, జనవరి 23 ప్రభాతవార్త : వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న స్వర్ణకారులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఎల్‌బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. స్వర్ణకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వింజమూరి రాఘవాచారి సభాధ్యక్షతన చంపాపేటలో జరిగిన తెలంగాణా రాష్ట్ర స్వర్ణకార సంఘం సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వర్ణకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఉప్పల్ భగాయత్‌లో కుల సంఘాల భవనాల నిర్మాణాన్ని ప్రభుత్వం చేపడుతుందన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు వింజమూరి రాఘవాచారి మాట్లాడుతూ దొంగ బంగారం కొంటున్నారన్న నెపంతో స్వర్ణకారులను వేధింపులకు గురిచేస్తున్నారని అన్నారు. ఈ సమస్యను సంఘం తరపున ముఖ్యమంత్రి కెసిఆర్, మంత్రి కెటిఆర్ దృష్టికి తీసుకువెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేపూరి వెంకటస్వామి, కోశాధికారి జి.చంద్రశేఖర్, రాఘనాథచారి, వెంకటాచారి, పద్మాచారి, రత్నమాచారి,తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు ఇళ్లస్థలాలను కేటాయించాలని భూపోరాటం... ఉద్రిక్తత

హయత్‌నగర్, జనవరి 23 ప్రభాతవార్త: పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ కుంట్లూర్ గ్రామ పరిధి సర్వేనెంబరు 216 నుంచి 224 వరకు ఉన్న వివాదాస్పద భూమిలో సీపీఐ ఆధ్వర్యంలో గుడిసెలు వేయడం ఉద్రిక్తతతకు దారితీసింది. సదరు సర్వేనెంబర్లలోని సుమారు 100 ఎకరాల భూమిని ప్రభుత్వ భూమిగా రెవెన్యూ అధికారులు చెబుతుండగా... అది భూదాన భూమి అంటూ అందులో అర్హులైన పేదలకు ఇళ్లస్థలాలు ఇవ్వాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేస్తున్నారు. కాగా అది ప్రైవేటు పట్టాభూమి అంటూ కొందరు చెబుతున్నారు. గతంలో ఇదేభూమిలో భూదాన బోర్డు సర్టిఫికెట్లు ఇచ్చిందంటూ గుడిసెలు వేయడంతో మున్సిపల్, రెవెన్యూ అధికారులు వాటిని తొలగించిన విషయం తెలిసింది. ఇదిలా ఉండగా ఆదివారం సీపీఐ పార్టీ సమావేశం నిర్వహణ పేరిట వేలాదిగా ప్రజలను కూడగట్టిన సీపీఐ నాయకులు రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు ఆధ్వర్యంలో భూపోరాటం ప్రారంభించారు. దాదాపు రెండు వేల మంది సదరు భూముల్లో గుడిసెలు వేశారు. విషయం తెలుసుకున్న రెవెన్యూ, పోలీసు అధికారులు గుడిసెలను తొలగించాలని సీపీఐ నాయకులకు చెప్పినా వారు ససేమిరా అంటూ అక్కడే తిష్ట వేశారు. ఆదివారం రాత్రి వరకు పోలీసులు బందోబస్తును కొనసాగిస్తూ అదనంగా అక్కడికి ఎవరూ చేరకుండా భారీకేడ్లు పెట్టారు. సోమవారం ఉదయం నుంచి రావినారాయణరెడ్డి కాలనీ చౌరస్తాతో పాటుకుంట్లూర్-గౌరెల్లి రోడ్డులో వాహనాలను తనిఖీ చేయడం ఆరంభించారు.

భూపోరాటం చేస్తున్న సీపీఐ నాయకులు

ప్రైవేటు వ్యక్తులకు దారాదత్తం చేయాలని చూస్తున్నారు. 100 ఎకరాల భూదాన భూమిని ప్రవేటు వ్యక్తులు ఆక్రమించే యత్నంచేస్తున్నారని సీపీఐ నాయకులు రవీంద్రాచారి, యాదిరెడ్డి, కౌన్సిలర్ లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ హరిసింగ్‌నాయక్ ఆరోపిస్తున్నారు. ప్రభుత్వాధికారులు భూదాన భూమిని ప్రభుత్వ భూమిగా చెబుతున్నారని ముందు రికార్డులు చూసుకోవాలన్నారు. ముడుపులకు ఆశపడి ప్రైవేటు వ్యక్తులకు వత్తాసు పలుకుతూ వారికి భూదాన భూమిని దారాదత్తం చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. గుడిసెలు వేసుకున్న వారంతా పేద, మధ్యతరగతి వారేనని పూర్తివిచారణ చేపట్టి వారికి ఇళ్ల స్థలాలను కేటాయించాలన్నారు. ఇదిలా ఉండగా సోమవారం సాయత్రంవరకు గుడిసెలు వేయడం కొనసాగుతూనే ఉంది. పోలీసులు బందోబస్తు కొనసాగిస్తుండగా... ఎప్పుడు పరిస్థితి ఎలా మారుతుందోనని అర్థం కాని పరిస్థితి నెలకొంది.

58,59 జీవో అమలు చేయాలని బిజెపి ఆందోళన

రెవెన్యూ అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఎల్.బి.నగర్, జనవరి 23 ప్రభాతవార్త : రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో జి.ఓ నెం. 58, 59ల దరఖాస్తులను పరిశీలించి ప్రతి లబ్దిదారునికి జిఓ అమలు అయ్యే విధంగా రేగులైజషన్ చేయాలనీ డిమాండ్ చేస్తూ బిజెపి ఆధ్వర్యంలో సోమవారం సరూర్‌నగర్ మండల కార్యాలయం ఆందోళన చేపట్టారు. మండల తహసీల్దార్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ ప్రబుత్వ భూములను ఆక్రమించుకుని ఇండ్లు నిర్మించుకుని నివాసం ఉంటున్నవారికి ఆ భూములపై హక్కులు కల్పించేందుకు 58, 59 జీఓల ద్వారా 2015లో అవకాశం కల్పించిందని పేర్కొన్నారు. 2014 జూన్ 2 కంటే ముందు నుంచి నివాసం ఉన్నట్టు కరెంటు బిల్లు, ఇతర రుజువు చూపించిన వారి నివాస స్థలాలను క్రమబద్ధీకరణ చేసిందన్నారు. రెండో విడతలో 58 జీఓ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి నెలలు గడుస్తున్నా పట్టాలు అందజేయలేదన్నారు. 59జీఓ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికి లక్షలాది రూపాయలు చెల్లించాలని నోటీసులు పంపించారన్నారు. ఒక లక్షతో క్రమబద్ధీకరణ చేస్తారని భావించి దరఖాస్తు చేసుకుంటే ఇప్పుడు రూ.18 లక్షలు, రూ.20 లక్షలు కట్టాలని ప్రబుత్వం నోటీసులు పంపించడంతో 59జీఓ ద్వారా దరఖాస్తు చేసుకున్నవారు లబోదిబోమంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్‌గౌడ్, కార్పొరేటర్లు కొప్పుల నరసింహారెడ్డి , చింతల సురేందర్‌యాదవ్, పవన్‌కుమార్, ప్రేమ్‌మహేశ్వర్‌రెడ్డి, లచ్చిరెడ్డి, బండారి భాస్కర్, జక్కిడి ప్రభాకర్‌రెడ్డి, కృష్ణవేణి, ఆనంద్‌కుమార్, నూతి శ్రీనివాస్, దాసరి జయప్రకాష్, బద్దం బాలకృష్ణ పాల్గొన్నారు.

జిల్లెలగూడ రెడ్డి సంఘం నూతన కార్యవర్గం ఏకగ